## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers


JANASAMUDRAM.COM


సంపుటి:03 | సంచిక:321 | సోమవారం జూన్ 23 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# యోగాంధ్ర గిన్నిస్ రికార్డు..

## స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు

**విశాఖ వేదికగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. దీనిపై ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు.**





విశాఖపట్నం: విశాఖ వేదికగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. దీనిపై ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. యోగా ప్రజలను మరోసారి ఏకం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలనే ఉద్యమాన్ని బలోపేతం చేసినందుకు ఏపీ ప్రజలను అభినందించారు. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం.. చాలా మందిని ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రేరేపిస్తుందని అన్నారు.

**రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి విజయమిది: చంద్రబాబు**

ఒక లక్ష్యం కోసం ఐక్యంగా ఉన్నప్పుడు మనం ఏం సాధించగలమో తెలిపేందుకు గిన్నిస్ రికార్డు ఒక నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ యోగా డే నిర్వహణ ద్వారా ఏపీ సాధించిన ప్రపంచ రికార్డు.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి విజయమన్నారు. ఈ అద్భుత ఘనతను సాధ్యం చేసిన ప్రతి ఒక్కరికీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఉత్సాహం, అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. యోగాంధ్ర ప్రపంచరికార్డులో భాగస్వాములైన అందరినీ సీఎం అభినందించారు.



# 'వర్షాకాలంలోనూ ఏరివేస్తాం'..

### మావోయిస్టులకు అమిత్ షా హెచ్చరిక



**ఈసారి వర్షాకాలంలోనూ మావోయిస్టు ఏరివేత ఆపరేషన్లు కొనసాగిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.**

వర్షాకాలంలోనూ మావోయిస్టు ఏరివేత ఆపరేషన్లు కొనసాగిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయుధాలు వీడి, అభివృద్ధి పథంలో కలిసి రావాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఛత్తీస్‌గఢ్ చేరుకున్న అమిత్ షా.. రాయ్‌పుర్ అటల్ నగర్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ (ఎన్‌ఎఫ్‌ఎస్‌యూ) క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రసంగించారు. "ప్రతిసారి వర్షాకాలంలో పరిస్థితులను అనుకూలంగా తీసుకుని మావోయిస్టులు విశ్రాంతి తీసుకునేవారు. కానీ, ఈసారి వర్షాకాలంలో వారిని నిద్రపోనివ్వం. 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా మరింత ముందుకెళ్తాం" అని అమిత్ షా పేర్కొన్నారు.

2లో

## ఆ 6 డిమాండ్లు నెరవేర్చాలి..

### మంత్రి సీతక్కకు హరీశ్‌రావు లేఖ



మిగతాది 2లో

తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కకు మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు.

# ప్రభుత్వం ప్రధాన లక్ష్యం..

# విద్య, వైద్యం, వ్యవసాయం



కరీంనగర్: అందరి సహకారంతో అన్ని రంగాల్లో తెలంగాణ అగ్రగామి రాష్ట్రంగా నిలుస్తోందని మంత్రులు వ్యాఖ్యానించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయంపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రులు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రధాన లక్ష్యం.. విద్య, వైద్యం, వ్యవసాయమని, ఈ విషయంలో పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని మంత్రి శ్రీధర్‌బాబు తేల్చి చెప్పారు. వ్యవసాయానికి పెద్దపీట వేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కర్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు. కరీంనగర్ జిల్లాలో ఒక్క గుంట కూడా బీడు భూమి లేకుండా సాగుచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు వివరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

## గతంలో పనిచేసిన సంస్థకే కన్నం.. రూ.48

### లక్షలు చోరీ చేసిన నిందితుడు అరెస్ట్



మిగతాది 2లో

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బతీస్తున్నారు

»ఎందరో పౌరుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బతీస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.



మిగతాది 2లో

సికింద్రాబాద్: ఎందరో పౌరుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బతీస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.

## యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం



»యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం ఉండేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

మిగతాది 2లో

# సంపాదకీయం

## ఫోన్ ట్రాప్‌లో పడేదెవరో..?

తెలంగాణలో చోటుచేసుకున్న టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాక రేపుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. దీనిపై దర్యాప్తు చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో విస్తుగొలిపే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉప ఎన్నిక అయినా, సాధారణ ఎన్నికలైనా ప్రత్యర్థులను కట్టడి చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌ను బ్రహ్మాస్త్రంగా వాడుకుంది. ఫోన్లు దొంగచాటుగా వినడం తీవ్ర నేరమన్న విషయం మరచి విచ్చలవిడిగా వందల మంది ఫోన్ సంభాషణలను విన్నారు. ఈ క్రమంలో అధికార పార్టీకి చెందినవారు కూడా బాధితులుగా మిగిలారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగానే కేసీఆర్ ఒకప్పుడు హరీశ్‌రావ్, ఈటల రాజేందర్‌లను పక్కన పెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను శాసించడానికి కూడా కేసీఆర్ ఈ అస్త్రాన్నే ఎంచుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా 2019 ఎన్నికల్లో ఆయనకు హైదరాబాద్ నుంచి నిధులు అందకుండా కట్టడి చేశారు. షర్మిల ఫోన్లతో పాటు ఆమె అనుయాయుల ఫోన్లను ట్యాప్ చేసి తన ఆప్త మిత్రుడైన జగన్‌రెడ్డికి ఆ వివరాలు అందించారు. దీంతో ఆ ఇరువురి మధ్య ఏర్పడిన బంధం ఫెవికాల్ కంటే దృఢమైనదని రుజువైంది. రక్తసంబంధం కంటే కేసీఆర్%-%జగన్ మధ్య బంధమే బలమైనదని షర్మిల సైతం వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడటం ద్వారా ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇరికించిన కేసీఆర్.. అప్పటి నుంచే ట్యాపింగ్ రుచి మరిగారు. ఇందుకోసం ప్రభాకరరావు, రాధాకిషన్‌రావు వంటి అధికారులను వాడుకున్నారు. పాపం పండుతుంది అంటారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ పాపం పండుతోంది. ఈ వ్యవహారంలో దర్యాప్తు సజావుగా పూర్తయితే ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి కూడా ఇరుక్కుపోతారు. రికార్డు చేసిన తన వాయిస్‌ను తన చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డి తనకే వినిపించారని షర్మిల చెప్పుకొచ్చారు. దీన్నిబట్టి జగన్‌రెడ్డి కోసం కేసీఆర్ ట్యాపింగ్ చేయించారని అర్థమవుతోంది. టెలిఫోన్ ట్యాపింగ్ అనేది ఇప్పుడు సర్వసాధారణం అయిపోయింది. అందుకే ప్రజలు కూడా దీన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదు. అయితే తెలంగాణలో హైకోర్టు జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ చేయించడం ద్వారా కేసీఆర్ ప్రభుత్వం సరికొత్త రికార్డులు సృష్టించింది.

మన దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా వ్యక్తిగత గోప్యత మౌలిక హక్కు. ఇప్పుడు ప్రభుత్వాలే ఈ హక్కును హరిస్తున్నాయి. నియమ నిబంధనలు పాటించకుండా ఫోన్ ట్యాపింగ్ చేయడం తీవ్ర నేరంగా ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం పేర్కొంటోంది. ప్రజల భద్రత, అంతర్గత శాంతిభద్రతలు వంటి కారణాలతో ఈ చట్టం ద్వారా ఫోన్లు ట్యాప్ చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంక్రమించింది. కాల క్రమంలో అధికారంలో ఉన్నవాళ్లు రాజకీయ ప్రత్యర్థుల కదలికలు, వ్యూహాలు తెలుసుకోవడానికి ట్యాపింగ్ చేయించారు. ఈ క్రమంలోనే 1988లో కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న రామకృష్ణ హెగ్డేపై తమ రాష్ట్రంలోని ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాప్ చేయించారన్న ఆరోపణలు వచ్చాయి. ఇందులో నిజం ఉండటంతో రామకృష్ణ హెగ్డే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. నీరా రాడియా టేపుల వ్యవహారం కూడా సంచలనం అయింది. ఈ నేపథ్యంలోనే టెలిఫోన్ ట్యాపింగ్ అనేది వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని 1996లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. హోం శాఖ కార్యదర్శి అనుమతితోనే ట్యాపింగ్ జరగాలని, ట్యాపింగ్ ఆర్డర్‌కు రివ్యూ కమిటీ ఆమోదం కూడా ఉండాలని, ట్యాపింగ్ 60 రోజులకు మించి చేయకూడదని, రికార్డులు సక్రమంగా ఉండాలని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టంచేసింది. చట్టపరంగా ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతించే అధికారం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కొద్ది సంస్థలకు మాత్రమే ఉంది. ఇంటెలిజెన్స్ బ్యూరో, రా, సీబీఐ, ఎన్ఐఏ, ఐటీ, ఢిల్లీ పోలీస్ కమిషనర్ తదితరులకే అధికారం ఉంది. రాష్ట్ర స్థాయిలో ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే హోం శాఖ కార్యదర్శి అనుమతి తప్పనిసరి. తెలంగాణలో జరిగిన ట్యాపింగ్ విషయానికి వస్తే ఇక్కడ నియమ నిబంధనలను తుంగలో తొక్కారు. నక్సలైట్ల పేరిట ఎవరి ఫోన్లనుబడితే వారి ఫోన్లను ట్యాప్ చేశారు. డీజీపీ స్థాయి అధికారి సైతం స్వేచ్ఛగా ఫోన్లో మాట్లాడలేని పరిస్థితి కల్పించారు. జగన్ పాలనలో కూడా ఇలాగే సాగింది. సొంత పార్టీలకు చెందిన కీలక నాయకులపై కూడా నిఘా పెట్టించారు.

ప్రస్తుత కేసులో విచారణ ఎదుర్కొంటున్న ప్రభాకరరావు అనే రిటైర్డ్ అధికారి సిట్ అధికారులకు సహకరించడం లేదు. అయితే ఆయన ఆధ్వర్యంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతించిన అధికారులు ఎవరు? వారి ముందుకు వచ్చిన అభ్యర్థనలు ఎన్ని? ఎవరెవరి ఫోన్లు ట్యాప్ అయ్యాయి? వంటి అంశాలను ట్యాపింగ్‌కు అనుమతించిన అధికారుల నుంచి సమాచారం సేకరిస్తే ఈ కేసు ఒక కొలిక్కి వస్తుంది. ఒకే సమయంలో, అది కూడా ఎన్నికలకు ముందు అన్ని వందల ఫోన్లు ట్యాప్ చేయడానికి ఎలా అనుమతించారు? కనీస అనుమానం రాలేదా? తమ ఆమోదానికి పంపిన జాబితాలో ఉన్న నంబర్లు ఎవరివని కనీసం ఆరాతీశారా? అని సంబంధిత అధికారులను ప్రశ్నించి సమాధానాలు రాబడితే తెర వెనుక శక్తులు బయటకు రాకతప్పదు. పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను అనధికారికంగా తెప్పించుకొని విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ చేయించారన్న ఆరోపణలు కూడా బలంగా వినిపించాయి. ముఖ్యమంత్రుల ఆదేశాలు లేకుండా రాజకీయ నాయకుల ఫోన్లను అధికారులు ట్యాప్ చేయరు. వందలకొద్దీ ఫోన్లను ట్యాప్ చేయడం వల్ల కింది స్థాయి అధికారులు పనిలో పనిగా తమకు గిట్టని వారి ఫోన్లను కూడా దొంగచాటుగా విన్నారు. ముంబైలో ఒక కేసుకు సంబంధించి ఫోన్ ట్యాపింగ్ చేయించారు. అయితే ఆ పనికి నియమితులైన ఆపరేటర్, తనకు ఇష్టమైన ఒక హీరోయిన్ ఫోన్‌ను ప్రతిరోజూ దొంగచాటుగా వినేవాడు. ఉన్నతాధికారుల తనిఖీలో ఇది బయటపడింది. ఈ లెక్కన ట్యాపింగ్ అనేది ఏ స్థాయిలోనైనా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం జరిపిస్తున్న దర్యాప్తులో కేసీఆర్ పాత్రకు సంబంధించిన ఆధారాలు లభిస్తాయా లేదా అన్నది వేచి చూడాలి. ఆధారాలు లభిస్తే రాజకీయంగా కేసీఆర్‌పై ప్రతీకారం తీర్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అవకాశం లభిస్తుంది. కేసీఆర్ ఇరుక్కుంటే జగన్‌రెడ్డి కూడా ఇరుక్కొనే అవకాశం లేకపోలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నందున ప్రజల వ్యక్తిగత గోప్యత హక్కును పరిరక్షించాలంటే నిబంధనలను మరింత కఠినతరం చేయాలి. ట్యాపింగ్‌కు జ్యుడీషియల్ అనుమతి తప్పనిసరి చేయాలి. హోం శాఖ కార్యదర్శి అనుమతికి ముందు హైకోర్టులోని సీనియర్ న్యాయమూర్తి అనుమతి పొందడం తప్పనిసరి చేయాలి. ఆ తర్వాత కూడా కింది స్థాయి అధికారులకు వదిలిపెట్టకుండా మాజీ న్యాయమూర్తులు, సాంకేతిక నిపుణులు, పార్లమెంటు సభ్యులతో పర్యవేక్షణకు కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ కూడా సుప్రీంకోర్టు పర్యవేక్షణలోనే ఉండాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి ట్యాపింగ్ ఆదేశాలపై సమీక్ష జరపాలి. పౌర హక్కులకు భంగం కలిగితే నష్టపరిహారం చెల్లించే నిబంధన విధించాలి. అమెరికాలో ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వేలెన్స్ చట్టం ప్రకారం ట్యాపింగ్ కోసం ప్రత్యేక న్యాయమూర్తుల అనుమతి తప్పనిసరి. ఇంగ్లండ్‌లో మంత్రి మండలి ఆమోదం తర్వాత ఒక సీనియర్ న్యాయమూర్తి కూడా ఆమోదముద్ర వేయాలి. జర్మనీలో పార్లమెంటరీ పర్యవేక్షణ కమిటీ అనుమతి తప్పనిసరి. చట్టాలను కఠినతరం చేయని పక్షంలో ప్రభుత్వాలే కాకుండా ప్రైవేటు వ్యక్తులు కూడా పెగాసస్ సాఫ్ట్‌వేర్ సమకూర్చుకొని వ్యాపార ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేసే ప్రమాదం ఉంది. తెలుగునాట కొంత మంది ప్రైవేటు వ్యక్తుల వద్ద ఇలాంటి ఎక్విప్‌మెంట్ ఉందన్న ప్రచారం ఉంది. ఇజ్రాయెల్‌కు చెందిన సంస్థ సరఫరా చేసిన పరికరాల్లో మూడు నాలుగు ప్రైవేటు వ్యక్తుల వద్దే ఉన్నాయట. వ్యాపార ప్రత్యర్థుల ఎత్తుగడలను ముందుగానే తెలుసుకోవడానికి కొంత మంది వ్యాపార దిగ్గజాలు ఇలాంటి అనైతిక పద్ధతులకు పాల్పడుతున్నారట. ఈ నేపథ్యంలో పౌరుల వ్యక్తిగత గోప్యత హక్కు భద్రంగా ఉండాలంటే పౌర సమాజం కూడా ఆ దిశగా ఉద్యమించాలి. పాలకులు ట్యాపింగ్ రుచి మరిగినందున వారిని కట్టడి చేయాలంటే ప్రజలే ఉద్యమించాలి!

'నరుకుడు' నైజం!

ఇక, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో పాటు ఆయనకు వత్తాసు పలుకుతున్న వారిని ఎలా అర్థం చేసుకోవాలి? తాను అధికారం కోల్పోవలసి వస్తుందని కలలో కూడా ఊహించని జగన్‌రెడ్డి ఇప్పుడు కరుణామయుడి ముసుగు తొలగించి తనలోని వికృత మనస్తత్వాన్ని ప్రదర్శించడానికి ఏ మాత్రం మొహమాటపడటం లేదు.

## ఆ 6 డిమాండ్లు నెరవేర్చాలి.. మంత్రి సీతక్కకు హరీశ్‌రావు లేఖ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కకు మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. రాష్ట్రంలో గ్రామాల స్థితి, పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారిందని లేఖలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శుల పనితీరు వల్ల తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.

కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిధులు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తమ సొంత నిధులు ఖర్చు చేస్తున్నారని, ఆ బిల్లులు రాక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. మాజీ సర్పంచులకు సైతం బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ వస్తే.. బిల్లులు రావడం మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున త్వరగా విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు ఆరు డిమాండ్లను హరీశ్‌రావు తన లేఖలో ప్రస్తావించారు.

గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని, గతంలో చేసిన పనులకు మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలని పేర్కొన్నారు. గత మూడు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలన్నారు. గతేడాది నవంబర్‌లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమని, వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## గతంలో పనిచేసిన సంస్థకే కన్నం.. రూ.48

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: గతంలో పనిచేసిన సంస్థకే కన్నం వేసిన ఓ ప్రబుద్ధుడు రూ.48లక్షలు అపహరించాడు. ఈ ఘటనలో బేగంపేట పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి నుంచి రూ.46లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు ఉత్తర మండలం డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు.

బేగంపేట ఠాణా పరిధిలోని పాటిగడ్డ సన్ స్టీల్స్‌లో శుక్రవారం రాత్రి చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. గతంలో అదే కంపెనీలో పనిచేసిన గిరిదారి సింగ్‌ను వివిధ కారణాలతో ఉద్యోగం నుంచి తొలగించారు. మొన్న అర్ధరాత్రి సన్ స్టీల్స్ కంపెనీ వెనుక వైపు నుంచి అద్దం ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించాడు. అనంతరం లాకర్‌ను పగులగొట్టి అందులో ఉన్న నగదు అపహరించుకొని బస్సులో పరారయ్యాడు. దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బేగంపేట పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా గిరిదారి సింగ్‌ను ఆదిలాబాద్‌లో గుర్తించి అక్కడి పోలీసుల సహకారంతో అదుపులోకి తీసుకున్నారు.

## 'వర్షాకాలంలోనూ ఏరివేస్తాం'..

మొదటిపేజీ తరువాయి

మావోయిస్టులు లొంగిపోవాలని, ఆయుధాలు వీడి.. అభివృద్ధి ప్రయాణంలో చేరాలని పిలుపునిచ్చారు. వారితో చర్చలు అవసరం లేదన్నారు. సాయుధ పోరాటాన్ని వదులుకుని జనజీవన స్రవంతిలో చేరే వారికి మరింత సాయం చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

అమెరికా దాడులు.. ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ఫోన్

2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే ప్రధాని మోదీ దార్శనికత చాలా స్పష్టంగా ఉందని అమిత్ షా అన్నారు. "మా ప్రభుత్వం కేవలం ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధిపైనే దృష్టి పెట్టడం లేదు. సకాలంలో న్యాయం అందించేందుకూ చర్యలు తీసుకుంటోంది. కొత్త చట్టాలు దీనికి దోహదపడతాయి" అని తెలిపారు. ఇదిలా ఉండగా.. నక్సలిజం సమస్యపై ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఒడిశా ఉన్నతాధికారులతో అమిత్ షా సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై అధికారులు దృష్టిపెట్టాలి

మొదటిపేజీ తరువాయి

"అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఓఆర్ఆర్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయి. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు అందిస్తున్నాం. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా.. మరికొన్ని శాఖలకు తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్‌లో అన్ని శాఖలకు సమానంగా పంచాలి. శాఖల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటినీ ఒకే స్థాయిలోకి తీసుకురావాలి.

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన ప్రాజెక్టుల ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాలి. రాష్ట్ర అవసరాలు, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులు ఖర్చు చేయాలి. రెవెన్యూ తీసుకువచ్చే శాఖలు, విభాగాలపై దృష్టి సారించాలి. పబ్లిక్ ఇంట్రెస్ట్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పనిచేయాలి. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందుకు వెళ్తుంది. రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలి"అని అధికారులకు భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బతీస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

సికింద్రాబాద్‌లో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప సభలో ఈటల మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనను కొనియాడారు. "నేను ఆరోగ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో దీనపరిస్థితి నెలకొని ఉంది. కరోనా వల్ల ప్రపంచమంతా విలవిల్లాడిపోయింది. అమెరికా, చైనాల్లో వచ్చిన పరిస్థితులు భారత్‌లోనూ వస్తాయని భయపెట్టారు. ఎంత మంది భయపెట్టినా ప్రధాని మోదీ భయపడలేదు. దేశంలోనే కొవిడ్ వ్యాక్సిన్ల తయారీని ప్రధాని ప్రోత్సహించారు. దేశ ప్రజలకే కాదు.. విదేశాలకు కూడా వ్యాక్సిన్లు ఇచ్చి భారత్ ఆదుకుంది. మన దేశంలో మేధోశక్తి విదేశాలకు వలస పోవద్దని భావించి ప్రధాని మోదీ మేకిన్ ఇండియా అమలు చేశారు. ఎన్నో కోట్ల నిధులు ఇచ్చి స్టార్టప్ కంపెనీలను కేంద్రం ప్రోత్సహించింది" అని ఈటల చెప్పారు.

## యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

సికింద్రాబాద్: యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం ఉండేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లో ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ నేతృత్వంలో అద్భుత, సమర్థవంతమైన పరిపాలన అందిస్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశలకు అనుగుణంగా భాజపా పాలిస్తోందని చెప్పారు.

"కాంగ్రెస్ హయాంలో ఎక్కడ చూసిన అవినీతి వార్తలే. దేశంలో అవినీతి ప్రభుత్వం ఉండవద్దని 2014లో భాజపాని అద్భుత మెజార్టీతో గెలిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాకిస్థాన్ ఆడిందే ఆట.. పాడిందే పాటగా ఉండేది. దేశంలోని పలు ప్రాంతాలను ఉగ్రవాదులు నాశనం చేశారు. హైదరాబాద్‌లోనూ పాక్ ఉగ్రవాదులు రక్తపాతం సృష్టించారు. ఉగ్రవాద కార్యకలాపాలు జరిగినా.. ఏం చేయలేని నిస్సహాయ పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉండేది. ప్రస్తుతం ప్రధాని మోదీ నేతృత్వంలో పాక్ దాడులకు గట్టిగా బదులిచ్చాం. ప్రపంచ దేశాలు నివ్వెరపోయేలా గట్టి జవాబు ఇచ్చాం"అని కిషన్‌రెడ్డి అన్నారు.


మోదీ 11 ఏళ్ల పాలన దేశానికి స్వర్ణయుగం: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

తెలంగాణకు మోదీ 11 ఏళ్లలో రూ.11లక్షల కోట్లు ఖర్చు చేశారని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మోదీ 11 ఏళ్ల పాలన దేశానికి స్వర్ణయుగమన్నారు. ఈటల రాజేందర్ ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఈటల ఎంపీ అయ్యి ఏడాది అయిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈటల నాయకత్వం రాష్ట్రానికి అవసరమన్నారు. జరగబోయే ఎన్నికల్లో నేతలందరం కలిసి పనిచేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## శాంతి స్థాపన జరిగి దశాబ్దం.. బొగోటాలో ఘనంగా యోగా దినోత్సవం

బొగోటా: కొలంబియా రాజధాని బొగోటాలోని ప్రఖ్యాత శాంటా మారియా ప్లాజాలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేలాది మంది యోగా సాధకులు, ఔత్సాహికులు పాల్గొన్న ఈ వేడుకకు ప్రపంచ ప్రఖ్యాత యోగా గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ హాజరయ్యారు. సరిగ్గా ఒక దశాబ్దం కిందట కొలంబియా ప్రభుత్వం, తీవ్రవాద ఫార్క్ గెరిల్లా సంఘాలు శాంతి ఒప్పందం చేసుకోవడంలో గురుదేవ్ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. దశాబ్దాలపాటు కొనసాగిన తీవ్రవాద సాయుధ సంఘర్షణకు స్వస్తి చెప్పి పదేళ్లు పూర్తైన సందర్భంగా ఈ ఏడాది అక్కడ జరిగిన యోగా వేడుకల్లో పాల్గొనడం విశేషం. ఇది కొలంబియాలో శాంతి దశాబ్దానికి గుర్తుగా నిలిచింది.

ఈ సందర్భంగా గురుదేవ్ మాట్లాడుతూ.. యోగాను కేవలం శారీరక వ్యాయామంగా మాత్రమే అనుకోవద్దని.. ఇది మానసిక స్థితిని సైతం మార్చగలదన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా యోగా ఆదరణ పొందిందన్న ఆయన.. మొట్టమొదటి కామన్ యోగా ప్రోటోకాల్‌ను రూపొందించిన కమిటీకి తాను అధ్యక్షత వహించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. 'ప్రపంచ జనాభాలో మూడొంతులకు పైగా ప్రజలు ప్రజలు ఈ ప్రోటోకాల్‌ను అనుసరిస్తుండటం నాకు చాలా ఆనందంగా ఉంది.



మానసిక ఆరోగ్య రంగంలో మన పని ఇక్కడితో ఆగదు. నిజానికి ఇది ఆరంభం మాత్రమే" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొగోటా కల్చరల్ సెక్రటేరియట్‌కి చెందిన అబ్జర్వేటరీ ఆఫ్ కల్చర్ అండ్ కల్చరల్ నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. 'కొన్ని వారాలుగా దేశంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొని ఉంది. ఆ ఉద్రిక్తతలను చల్లార్చి, సమతుల్యం తీసుకురావడానికి, బొగోటా దేశ ప్రజలందరికీ ఒక సానుకూల సందేశాన్ని ఇచ్చేందుకు ఇప్పుడు సరైన సమయం వచ్చింది" అని వ్యాఖ్యానించారు. 2015లో కొలంబియాలో శాంతిస్థాపన ఇక అసాధ్యమని చాలామంది అనుకున్న సమయంలో దానిని గురుదేవ్ సాధించారు. దాదాపు 50 సంవత్సరాల పాటు ఫార్క్ తిరుగుబాటుదారులు, కొలంబియా ప్రభుత్వం మధ్య జరిగిన ఉద్రిక్తతలు, ఘర్షణలు కొనసాగాయి. అనేక శాంతి ఒప్పందాలు విఫలమై, అవిశ్వాసపు అగాధం ఇరువర్గాలలో నెలకొన్న తరుణంలో గురుదేవ్ ఫార్క్ కమాండర్లతో మూడు రోజుల పాటు మధ్యవర్తిత్వ చర్చలు నిర్వహించారు. అహింసను ఆయుధంగా స్వీకరించాలని, దేశ భవిష్యత్తు కోసం విస్తృత దృక్పథంతో చర్చలను అంగీకరించాలని వారిని కోరారు. ఆయన చొరవతో సంక్షోభానికి పరిష్కారం లభించింది. ఒక ఏడాది పాటు సంపూర్ణ కాల్పుల విరమణను ఫార్క్ ప్రకటించిన తర్వాత శాంతి ఒప్పందానికి మార్గాన్ని సిద్ధం చేసింది. పదేళ్ల తర్వాత నేడు గురుదేవ్ మళ్లీ కొలంబియాను సందర్శించారు. కేవలం దశాబ్ది ఉత్సవాన్ని జరుపుకోవడానికి మాత్రమే కాకుండా.. మరింత శాంతియుతంగా, ఐక్యతతో కూడిన దక్షిణ అమెరికాను సాధించే దిశగా వారు తమ దృష్టిని సారించారు. బొగోటా, మెడెలిన్, కార్టాజెనా వంటి నగరాల్లో, ఆయన కొలంబియా పార్లమెంట్ సభ్యులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలను కలుసుకుని, వారికి ధ్యానపు లోతైన అనుభూతిని పరిచయం చేశారు.

కొలంబియా పార్లమెంట్‌ను ఉద్దేశించి గురుదేవ్ మాట్లాడుతూ .. 'కష్టాలనుంచి విముక్తి పొందిన ప్రపంచం.. మరింత ప్రేమభరితమైన, ఆనందం, శాంతితో నిండిన ప్రపంచం అనేది ఓ ఊహగా అనిపించవచ్చు. అది ఒక కలగానే ప్రారంభమవుతుంది. మనం ఈ కలను కనడం ప్రారంభిస్తే..

# కౌశిక్ రెడ్డి అరాచకాలకు అంతం ఆసన్నం : వొడితల ప్రణవ్





**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్, జూన్ 23**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ పరిధిలోని దమ్మక్కపేటలో రూ.20 లక్షల నిధులతో చేపట్టిన సాగునీటి, త్రాగునీటి పైపులైన్ పనులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకుడు కౌశిక్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కాళేశ్వరం దోపిడీ, కేటీఆర్ కారు రేసులు, కవిత లిక్కర్ స్కాంల చుట్టూ తిరుగుతున్న రాజకీయాల్లో... ఇప్పుడు ముల్లకంప కౌశిక్ రెడ్డిని కూడా చేర్చుకున్నారు. ఎలాంటి తప్పు చేయకపోతే ముందస్తు బెయిల్ ఎందుకు వేసుకున్నావు?అంటూ ప్రణవ్ నిలదీశారు. 50 లక్షల రూపాయలు తీసుకురమ్మని బెదిరించాడని వ్యాపారి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసినా, దాన్ని కాంగ్రెస్ పార్టీపై సోషల్ మీడియాలో ప్ర??ంచడం హాస్యాస్పదం. అరెస్టయ్యాక మాటలు మార్చడమేమిటి? గుడి గురించి మాట్లాడిన వాడివి కదా, ఇప్పుడు మళ్లీ వెనక్కి తగ్గిపోతున్నావు. కౌశిక్ రెడ్డి నీవు నిజంగా ఎమ్మెల్యేనా? లేక చిల్లర రాజకీయ నాయకుడివా? గుమ్మడికాయల దొంగలా వ్యవహరిస్తున్నావు. పది లక్షలు ఇస్తానని ప్రజలను మోసం చేశావు. బెయిల్‌పై బయటకు వచ్చాక 'ప్రజల పోరాటం' అంటూ డ్రామాలు చేయడం అవహేళనకరం. కౌశిక్ రెడ్డి గత చరిత్ర అందరికీ తెలుసని, ఆయన బ్లాక్‌మెయిలర్‌గా వ్యవహరించాడని ఆరోపించారు. వ్యాపారుల వద్ద డబ్బులు డిమాండ్ చేసిన ఆడియోలు బయటపడ్డా, ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రశ్నిస్తే బెదిరింపులు, వత్తాసు పలికితే క్షేమం. ఇదేనా పాలన? అని ప్రశ్నించారు. మహిళ ఫిర్యాదుపై స్పందించకపోవడంపై కేటీఆర్, హరీష్ రావుపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో హుజూరాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేసిన ప్రణవ్...కులగణన చేపట్టాం, భూభారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించాం. ఇకపై కూడా ప్రజల సంక్షేమమే మా లక్ష్యం. అని భరోసా ఇచ్చారు.

# డి ఆర్ . బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు



**( జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్ట్ )**
దేశానికి డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవటం. ఆయన జీవితంలో చేసిన త్యాగాలు, రచనలపై సంక్షిప్త సందేశం ఇవ్వటం, వారసత్వ గౌరవ వందనంగా ఒక్క నిమిషం మౌనం పాటించటం కార్యాచరణతో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నల్ల శ్యామ్ అధ్యక్షతన ఆదివారం ఉదయం 9.30 గం. లకు ఆనంతుల కాంతారావు తహసీల్ చౌరస్తాలోని డి ఆర్ . బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చదువు అనే ఆయుధంతో ప్రపంచం మేధావిగా, గుర్తింపు పొందారు. బాల్యంలో పాఠశాలకు వెళ్ళడానికి అవకాశం లేకుండా అవమానాలకు గురైనా ఎప్పుడూ నిరాశ చెందకుండా కుటుంబాన్ని, తల్లిదండ్రులను త్యాగం చేసి సమాజంలో ఎక్కడ అన్యాయానికి గురవుతున్న వర్గాలు స్త్రీలు, కార్మిక, సామాజిక వర్గాలను చైతన్య పరుస్తూ హక్కుల్ని సాధించుకునే స్ఫూర్తి రగిలించిన సామజిక విప్లవకారుడు అని కొనియాడారు. అంబేద్కర్ ద్వారానే నిమ్న వర్గాల హక్కులు దేశంలో రక్షించబడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ జగిత్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చిత్తరి ప్రభాకర్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం ఉపాధ్యక్షులు నకుమాళ్ళ నారాయణ, ఏ ఈ అశోక్ రాజ్, తుమ్ వెంకటేష్, జవ్వాజి శంకర్ కంటే అంజయ్య, పల్లె రమేష్, గిద్దె శంకరయ్య, తోట జగన్, సంక మహేష్, కమలాకర్, గంగాధర్, దాసరి లచ్చయ్య, బోట్ల రత్నయ్య, తక్కళ్ల దేవయ్య, బక్కురు భోజేష్, ప్రదీప్ అంబేద్కర్ సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# పరోపకారం -మహాద్యేయం దాతలు సహాయం

# వెలకట్ట లేనిది వికలాంగుల"సేవలో"... "లంకా'



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 22,**
కొంతమంది పుట్టుకతో శారీరక వికలాంగులుగా, మరి కొందరు వయసు మీద పడి వృద్ధాప్యంలో సంభవించే వికలాంగత్వం, మరి కొంతమంది దీర్ఘకాలిక జబ్బు సంబవించి వికలాంగులుగా మారటం, వీరిలో కొంతమంది ఏ పని చేయలేని పరిస్థితి ఆర్థికంగా సరిగ్గా లేక కడుపేదరికం అనుభవిస్తూ వచ్చే పెన్షన్ సరిపోక కొంతమంది యాచన చేస్తూ కొంతమంది ఏదో చిన్న చితక పని చేస్తూ కుటుంబంలో అర కొర జీవితం గడుపుతుంటారు. అలాంటివారు ప్రముఖ సామాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర )ఆరోగ్య పరివేక్ష కులు లంకా కొండయ్య ద్రుష్టికి రాగా వారి ఇంటికి వెళ్లి వారి బాగోగులు తెలుసుకొని వారికి ఏమి అవసరం ఉన్నదో తెలుసుకొని మధిర ప్రాంతంలో ఉన్న దయార్ధ హృదయులను కలిసి వారికీ విన్నవించి వారికి పరిచయము చేసి, వారికి ఏదో విధంగా దాతలకు నచ్చిన సహాయం చేపించటం అదే విధంగా మధిర ప్రాంత పాత్రికేయ (ప్రింట్,ఎలక్ట్రానిక్ ) మిత్రుల ద్వారా వికలాంగుల దీన పరిస్థితి పత్రిక కధనాల ద్వారా చూసి స్పందించి అనేక మంది దయార్ధ హృదయులు తెలంగాణ ప్రభుత్వం మంత్రులు అధికారులు స్పందించి వికలాంగులకు సహాయం చేసిన సందర్భాలు ఉన్నాయి. వారిలో అనేకులు మధిర, ఎర్రుపాలెం, బోనకల్, వైరా, గంపలగూడెం, వీర్లపాడు, పెనుగంచిప్రోలు నుండి వికలాంగులు కొండ య్య చిరునామా తెలుసుకొని కొండయ్య గృహానికి వచ్చి వారు సహాయం కోరుతున్నారు. వారికి కొండయ్య కౌన్సిలింగ్ ఇచ్చి దాతల ద్వారా సహాయం చేపించటం అభినందనియం. వారిలో మధిర యాదవ బజారు ముత్యాలమ్మ గుడి వద్ద ఉన్న లారీ డ్రైవర్ తూము సుబ్బారావు దీర్ఘ కాలిక అనారోగ్యంతో మంచానికి పరిమితం ఐతే ఇతని దీన గాధ ఒక పాత్రికేయ మిత్రుడు (ప్రధాన పత్రిక విలేకరి )తెలుసుకొని జీవన స్థితి గతులు కథనం రూపంలో ముద్రింప చేయగా తెలంగాణ ప్రభుత్వం మంత్రి వర్యులు అధికారులు స్పందించి చిరు వ్యాపారం చేసుకొనుటకు ఎంతో విలువైన మూడు చక్రాల స్కూటీ మంజూరు చేయించి నారు. అదే విధంగా మధిర ఎస్సి కాలనీ కీ చెందిన జవ్వాది యేసుబాబు ఒక కాలు 70% లేదు, ఏ పని సరిగ్గా చేయలేడు భార్యకూడా వికలాంగురాలు, వీరు వీరి సంతానం మీద ఆధార పడటం ఈ విషయం ప్రముఖ సీనియర్ న్యాయ వాది మాటూరుపేట నెల్లూరు రవి దృష్టికి తీసుకొని రాగా ఇతనికి తన ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ ద్వారా ఎంతో ఖరీదైన బ్యాటరీ మూడు చక్రాల రిక్షా అందజేసినారు. అదే విధంగా మరో వృద్ధుడు రెండు కాళ్ళు పట్టుకపోయి మడతకు రావు, నడుము నిలబడదు అతను పేరు గద్దల లక్ష్మయ్య అతనికి నెల్లూరి రవి మూడు చక్రాల బండి ఇప్పించుట ద్వారా టీవీఎం స్కూల్ గేట్ వద్ద చెప్పులు కుట్టుకుంటూ జీవనం గడుపుతున్నారు. అదే విధంగా మరో వృద్ధుడు పెనుగంచిప్రోలు మండలం వాసి అతను కూడ సహాయం చేపించటం ఇలా అనేక మందికి తనకు తీరిక ఉన్నప్పుడు వారిని కలిసి వారి బాగోగులు తెలిసికొని సహాయం చేపించుట వలన కొండయ్యను పలువురు అభినందిస్తూన్నారు. అదే విధంగా ఇంకా అనేక మంది కొండయ్యను సంప్రదించినప్పుడు ప్రముఖ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు, ఆర్థిక ప్రణాళిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మిత్ర బృందంను కలవమని వారికీ కౌన్సిలింగ్ ఇస్తున్నారు.

# ఫుడ్ పాయిజన్ కి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బసు**
- **అస్వస్థకు గురైన విద్యార్థులకు పరామర్శ**




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 23**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కి ,గురికావడానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గందసిరి జ్యోతి బసు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రిలో అస్వస్థకు గురైన విద్యార్థులను పరమర్శించారు... అనంతరం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆస్పటల్ సూపర్డెంట్ ను ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సింగ్ కళాశాల విద్యార్థుల భోజనం పట్ల అధికారులు నిర్లక్ష్యం వల్లనే ఫుడ్ పాయిజన్ జరిగిందని అన్నారు.. ఫుడ్ పాయిజన్ పై తగు విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ జిల్లా నాయకులు గణేష్ మహేష్ వినోద్ ప్రమోద్ భవాని వనిత పాల్గొన్నారు

# శాతవాహన యూనివర్సిటీలో ఫార్మసీ కళాశాల భవనానికి భూమి పూజ



**జనసముద్రం న్యూస్ కరీంనగర్, జూన్ 23:**
శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాల నూతన అకాడమిక్ భవనం మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జోళి శాఖల మంత్రి మరియు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, ఫార్మసీ రంగంలో ఉన్నత ప్రమాణాలు ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్ రక్షణ కవచం: బండి సంజయ్



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 23**
కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై బీజేపీ చేస్తున్న విమర్శలను తప్పుడు ప్రచారంగా చిత్రీకరించేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు బండి సంజయ్. ఈ వ్యవహారంలో కేసీఆర్ కుటుంబాన్ని కాపాడే విధంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్%–%బీఆర్ఎస్ పార్టీలు నాణేనికి రెండు పక్కలుగా మారాయని సంజయ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ అవినీతికి సంబంధించి పుష్కలమైన ఆధారాలు ఉన్నా ఇప్పటివరకు ఆయనను అరెస్ట్ చేయని పరిస్థితి స్పష్టంగా ప్రభుత్వాల మధ్య పొత్తును సూచిస్తోంది,అని ఆయన విమర్శించారు.

# ఎమ్మార్పీఎస్ మేడిపల్లి అండ్ భీమారం మండలాల అధ్యక్షుల ఎన్నిక.



**( జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**
ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా మందకృష్ణ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల అధ్యక్షునిగా ధోని పాల శంకర్ భీమారం మండల అధ్యక్షునిగా చిలివేరి వెంకటేష్ లను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. మండలానికి కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ కార్యదర్శి సంగేపు ముత్తు హాజరు కావడం జరిగింది కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్ ఈదుల దేవదాస్, పాలేపు రమేశ్, దుమాల ఆనంద్, మకిలి రాకేష్, ధోనీపాల శాంతయ్య, పాలేపు రవి, మకిలి లవ్ కుమార్, మకిలి సురేష్, ధోనీపాల రాకేష్, బాపురపు అజయ్, దుమాల అనిల్, మకిలి రవి, పాలేపు ఇజ్రాయిల్, అంతడుపుల తిరుపతి, మకిలి ప్రసాద్, పాలేపు శేఖర్, ఆర్మూరి మధు, దుమాల లక్ష్మణ్, చిట్యాల మిథినేష్, చెట్పల్లి అజయ్, చిట్యాల జలంధర్ , మకిలి సోనూ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని లారీ బీభత్సం ఐస్క్రీం ట్రాలీని ఢీకొట్టి పరారీ



**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్, జూన్ 23**
కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి సమీపంలో వరంగల్–కరీంనగర్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని లారీ బీభత్సం సృష్టించింది. రోడ్డుపక్కన నిలిపి ఉంచిన ఐస్క్రీం ట్రాలీని ఆ లారీ వేగంగా వచ్చి ఢీకొట్టి పారిపోయింది. ఈ ప్రమాదంలో ట్రాలీ యజమానికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ వ్యక్తిని స్థానికులు చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న హుజూరాబాద్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి, పారిపోయిన లారీ కోసం పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు. పోలీసులు ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. పారిపోయిన లారీని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కరీంనగర్ తీగల వంతెనపై నెలాఖరులోగా విజిలెన్స్ నివేదిక...



**జనసముద్రం న్యూస్ కరీంనగర్, జూన్ 23**
కరీంనగర్‌లో మానేరువాగుపై నిర్మించిన తీగల వంతెన పనులపై నెలాఖరులోగా విజిలెన్స్ నివేదికను అందజేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. బీఆర్ఎస్ హయాంలో మొదట రూ.80 కోట్లు కేటాయించి, ఆ తర్వాత అప్రోచ్ రోడ్లతో కలిపి మొత్తం రూ.224 కోట్ల వ్యయంతో ఈ వంతెనను పూర్తి చేశారు. వంతెన ప్రారంభించిన నాలుగు నెలలకే తారు పాడవడం, డిజిటల్ లైట్లు పనిచేయకపోవడం లాంటి లోపాలు వెలుగు చూసాయి. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక కార్యకర్తలు ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. స్పందించిన ప్రభుత్వం పనుల నాణ్యతపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ద్వారా విచారణ చేపట్టింది. విభాగ డీఎస్పీ ఎం. శ్రీనివాస్ రావు నేతృత్వంలోని బృందం రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టి ఏడాది పాటు విచారణ నిర్వహించింది. ప్రస్తుతం ఈ విచారణ తుదిదశకు చేరుకోగా, ఈ నెలాఖరులోగా తుది నివేదిక సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# నూతనంగా హెూటల్ దీప్తి ప్రారంభోత్సవం



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.23) జనసముద్రం న్యూస్**
భువనగిరి పట్టణ హైదరాబాద్ బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హెూటల్ దీప్తి ఆదివారం రోజున ఎం.డిలు బాల్ రెడ్డి,రవిందర్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో సువిశాలమైన భవనంలో నూతనంగా దీప్తి హెూటల్ ఏసీ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రాంత ప్రజలకు హైదరాబాద్ ప్రయాణికులకు యాదాద్రి యాత్రికులకు గొప్ప శుభవార్తగా తెలుపుతూ..రుచి శుచి నాణ్యమైన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా హెూటల్ పరిశ్రమలలో అనుభవం కలిగిన వంట మాస్టర్లచే మంచి నాణ్యమైన భోజనం అందిస్తున్నమని,శుభకార్యాలకు,మినీ ఫంక్షన్లకు మా దీప్తి హెూటల్ ద్వారా ఫుడ్ సప్లై చేస్తున్నామని ఈ అవకాశాన్ని జిల్లా మరియు పట్టణం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

# రాయగిరిలో కెఎంఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- ముఖ్య అతిథులుగా జిల్లా డీసీపీ అక్షాంష్ యాదవ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.23)**
**జనసముద్రం న్యూస్**






భువనగిరి మున్సిపల్ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం రోజున గ్రామ వాస్తవ్యుడు కేఎంఆర్ సురక్ష మల్టీస్పెషల్టి హాస్పిటల్ అధినేత కాయితి వెంకట్ రెడ్డి,డా.కె.మణికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ అక్షాంశ యాదవ్ యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు కేఎంఆర్ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్స్కు అభినందించారు.అనంతరం వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ కే.మణికాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత చదువుల కొరకు హైదరాబాద్ కి వెళ్లి ఒక డాక్టర్ గా పట్టా పొంది సొంతంగా జిల్లా కేంద్రంలో కేఎంఆర్ సురక్ష హాస్పిటల్ ఏర్పాటు చేసుకుని కార్పొరేట్ స్థాయిలో 24 గంటల అందుబాటులో తక్కువ ఖర్చుతో గ్రామ మరియు జిల్లాప్రజలకు మంచి వైద్యం అందిస్తున్నామని అన్నారు.నా సొంత గ్రామములో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.దాదాపుగా మండలంలోని కూనూరు,బాలం పల్లి,కేసారం,రాయగిరి దాదాపుగా 300 మందికి వైద్య పరీక్షలు అందించామని,అవసరం ఉన్నవారికి ఈసీజీ,ఉచిత రక్త పరీక్ష షుగర్ పరీక్షలు మరియు బిపి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశమని తెలిపారు.అనంతరం వారిని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాయితీ అనీష్ రెడ్డి,రిటైర్డ్ హెడ్మాస్టర్ కాయితీ హనుమంత్ రెడ్డి,అవస్తి రాజేంద్ర ప్రసాద్,దత్తాయి పల్లి మాజీ సర్పంచ్ నుచ్చు రమేష్,మదర్ డైరీ మాజీ డైరెక్టర్,ఒగ్గు బిక్షపతి కె.వెంకటరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య,కాంగ్రెస్ నాయకులు పల్లెర్ల యాదగిరి,మాజీ సర్పంచ్ కళ్లెం బాల్ నరసయ్య,రవీందర్,వైద్యులు డాక్టర్ కే.మణికాంత్ రెడ్డి ఎంబిబిఎస్ ఎం డి జనరల్ మెడిసిన్,డాక్టర్ ఎం.ఆర్చిత రెడ్డి,ఎంబిబిఎస్ ఎం డి పీడియాట్రిక్స్,డాక్టర్ పి.మేఘనాశ్రీ ఎంబిబిఎస్ ఎం ఎస్ ఆప్తమాలజీ,డాక్టర్ టి దుర్గాప్రసాద్ ఎంబీబీఎస్ ఎంఎస్ జనరల్ సర్జరీ,డాక్టర్ ఎం.లక్ష్మణ్ ఎంబిబిఎస్ ఎంఎస్ జనరల్ మెడిసిన్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండల స్థాయిలో మెగా టాలెంట్ టెస్ట్.

**జనసముద్రం న్యూస్ జూన్ 23**


బహుమతులు :
ప్రథమ బహుమతి : రూ॥ 10,116/-
ద్వితీయ బహుమతి : రూ॥ 5,116/-
తృతీయ బహుమతి : రూ॥ 3,116/-




మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం లో గాయత్రి టెక్నో మోడల్ స్కూల్ లో మండల స్థాయి మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది తేదీ జూలై 13 ఆదివారం 11 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించడం జరుగుతుంది గాయత్రి మోడల్ టెక్నో స్కూల్లో నవోదయ గురుకులం సైనిక్ మోడల్ స్కూల్ లకు కూడా సిలబస్ మరియు క్లాసెస్ నిర్వహించడం జరుగుతుంది ఎంతో అనుభవజ్ఞులైన టీచర్లతో బోధన నిర్వహించడం జరుగుతుంది పిల్లల ఉజ్వల భవిష్యత్తు గురించి ఆలోచించే తల్లిదండ్రులు మీ పిల్లలను గాయత్రి టెక్నో మోడల్ స్కూల్ కు పంపించగలరని మనవి అడ్మిషన్లు జరుగుచున్నవి టాలెంట్ టెస్ట్ లో ఉత్తీర్ణులైన వారికి మొదటి బహుమతి 10116 రెండవ బహుమతి5116 మూడో బహుమతి 3116 అందించడం జరుగుతుంది టాలెంట్ టెస్ట్ గాయత్రి టెక్నో మోడల్ స్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది

# అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి.

- బయ్యారం మండల వ్యాప్తంగా మహా ధర్నాకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ

**జనసముద్రం న్యూస్ జూన్ 23**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఎదుట జూన్ 23న మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇంట్లో అర్హత కలిగినప్రతి పేదవాడికి మంజూరు చేయాలని డిమాండ్ సైడ్ కాలువలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని డిమాండ్ మంచినీళ్ల బావులు నీటి నిల్వలు ఉన్నచోట తక్షణమే బ్లీచింగ్ చెల్లించాలి వీధిలైట్లు వెంటనే వేయాలి ఇండ్లలో చెత్తను ప్రతిరోజు సేకరించి డంప్ యాడికి పంపించాలి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి పైలెట్ ప్రజలకు ప్రాజెక్టుల కింద తీసుకున్న గ్రామాలను సమస్యలు తెలుసుకుని స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసి పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాతా గణేష్ పాలను గాలికి వదిలేసి అబద్దాలతో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజల జీవితాలతో ఆడుకుంటూ టైంపాస్ చేస్తూ కాలం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీకి నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చింది

# మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల పని పూరి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం కోరుట్ల ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**





కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన ఇంచార్జ్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ నేతృత్వం లో నిర్వహించినటువంటి సమీక్ష సమావేశంలో పాల్గొన్న.కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. కొరత ఉందని రైతులకు ఇబ్బంది ఏర్పడుతుందని తగినంత అందుబాటులో ఉంచాలని కోరారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో మొదలు పెట్టినటువంటి పాఠశాల పనులను వెంటనే పూర్తి అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని సందర్భంగా తెలియజేశారు. కొన్ని రోజుల క్రితం కోరుట్లలోని గణపతి విగ్రహాల తయారీ కేంద్రం వద్ద విద్యుత్ షాక్ తో మరణించిన అల్వాల వినోద్ భార్య శైలజ ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరారు మెట్ పల్లి గవర్నమెంట్ హై స్కూల్ శిథిలా వ్యవస్థలో ఉందని రానున్న వర్షాకాలంలో తీవ్ర వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే వివరించగా.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. వెంటనే కలెక్టర్ తెలియజేస్తూ మెట్పల్లి పాఠశాల లో ఉన్న విద్యార్థులను వేరే ఏదైనా భవనంలోకి మార్చాలని కలెక్టర్ ఆదేశించారు. మెట్ పల్లి లో మొదలు పెట్టినటువంటి ఉర్దూ మీడియం హై స్కూల్ అసంపూర్తిగా ఉన్నందువల్ల దానికి కావలసినటువంటి తగు నిధులు మంజూరు చేసి వెంటనే ఆ భవనం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు మెట్ పల్లి ప్రభుత్వజూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల్లో అదనపు తరగతి గదులు , టాయిలెట్స్ నిర్మాణం చేయించాలని ఎమ్మెల్యే కోరినారు. సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల జూన్ 23 జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**
రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన అనంతరం డిల్లీలోని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే ను శాలువాతో సన్మానించి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు.

# పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**జనసముద్రం రామకృష్ణాపూర్ జూన్ 22**



జంతు ప్రేమికుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం బాబురావు, కోల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నిరుపేదలైనటువంటి ఐదు కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి నాలుగు నెలల నుంచి వారి ఉదార హృదయంతో నిరుపేదలకు సహాయం చేస్తున్నటువంటి మీసాల సత్యనారాయణ,మీ సాల ఆశ్లేష,జ్యోతి,మీసాల కళ్యాణ కుమార్, సంతోష్ రెడ్డి,వై.హరీష్ రెడ్డి,సత్య వెంకట్, రోహిత్ రెడ్డి వారికి ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రామిడి కుమార్,గ్యాస్ శ్రీనివాస్,నల్ల సత్యనారాయణ, రామిడి లక్ష్మి కాంత్, బత్తుల మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్ ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 23**




మహబూబాబాద్ లోని బట్టు అంజయ్య స్మారక భవనంలో రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోకాళ్ళ రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో పి వై ఎల్ .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైంది. సీజనల్ వ్యాధులలు ప్రధానంగా ఏజెన్సీ తీవ్రంగా విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా ,రోగాలతో ఆదివాసి గిరిజన పేద ప్రజలు పడుతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు లేవు. ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. టెండర్ల ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ కొనసాగుతుంది ప్రభుత్వ అధికారులు పట్టీ పట్టణట్లుగా వ్యవహరిస్తున్నారు. . అంతేకాకుండా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ , ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి చేతులు దులుపు కూడా తప్ప అమలుకు నోచుకోవడం లేదన్నారు. రాజీవ్ యువ కిరణాలు పథకం పేరుతో నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అర్హులైన వారి కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు సెలక్షన్ చేసి మరొకసారి మోసం చేశాని ఆయన విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగ పోస్టులు ఏ ఒక్కటి కూడా భర్తీ చేయకపోవడం దుర్మార్గమన్నారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే విధానాల అవలంబించి ప్రజల చేతులు చావు దెబ్బ తిన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తుంది. తక్షణమే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్స్ మరియు సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ వైద్య అధిక ఫీజు దోపిడిన అరికట్టాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులు అన్నిటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు తుడుం వీరభద్రం, దారావత్ రవికుమార్, బేజాడి కుమార్,పరిషిక రవి, సిద్దేశ్వర్, సిద్ధులు, చింత నరసింహారావు ,బట్టు చైతన్య, సామ పాపయ్య ,గణేష్,చారీ తదితరులు పాల్గొన్నారు.

# డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యంగం వల్లే భారత దేశంలో మైనారిటీలకు రాజ్యం రక్షణ కవచంగా ఉంది

- మైనారిటీ హక్కుల ప్రదాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్
- ఎమ్ ఎ ఖయ్యూం (మాజీ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్,మేడ్చల్ నియోజకవర్గం)

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.23) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**





ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 219వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా ఎమ్ ఎ ఖయ్యూం (మాజీ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్,మేడ్చల్ నియోజకవర్గం) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఎమ్ ఎ ఖయ్యూం మాట్లాడుతూ ముస్లింలు ముందు నుండి డా బాబాసాహెబ్ అంబేద్కర్ కి అండగా ఉన్నాం,ఇప్పుడు అంబేద్కర్ ఉద్యమానికి కూడా ముందుకు తీసుకువెళ్లడానికి కూడా ముందు ఉంటాం అని తెలియజేస్తున్నాం."ఒక ప్రజాస్వామ్యం నిజంగా ఎంత బలంగా ఉందో,అది మైనారిటీలు ఎంతగా రక్షణ పొందుతున్నారో బట్టి తెలుసుకోవచ్చు.గౌరవం,సమానత్వం,రాజ్యాంగ రక్షణ లేకుండా స్వాతంత్ర్యం లాభం లేదు." అని అంబేద్కర్ మాటలు గుర్తుచేశారు." మైనారిటీలు హక్కులు కాపాడడమే నిజమైన ప్రజాస్వామ్యం.ఇది రాజ్యాంగ ధర్మం,దేశ నిర్మాణానికి ఆధారం."ఈరోజు భారత దేశ ప్రజలు అందరూ సుఖ శాంతులతో ఉన్నారు అంటే డా.బాబాసాహెబ్ అంబెద్కర్ అందించిన భారత రాజ్యాంగం వల్లే అని తెలియజేసారు.ప్రపంచం మొత్తం భారత దేశం వైపు చూస్తుంది అంటే భారత దేశం యొక్క ప్రజాస్వామిక విలువలవల్లే ఆ ప్రజాస్వామిక విలువలు అందించింది భారత రాజ్యాంగం అని తెలియజేసారు.ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు. జై భీమ్ జై మీం అని నినాదించారు.ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ సభ్యుల కృషిని గుర్తిస్తూ,అందరికి శాలువా కప్పి సత్కరించడం జరిగింది.ఈరోజు రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 151 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఎమ్ ఎ ఖయ్యూం పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి సాహు మహారాజ్ జీవిత చరిత్రని తెలుసుకోవటం జరిగింది.సాహూ మహారాజ్ జూన్ 26 వ తేదీన 1874 న ఘూట్గే కుటుంబంలో జన్మించాడు.సాహూ మహారాజ్ అసలు పేరు యశ్వంత్ రావు ఘూట్గే.సాహూ తల్లిదండ్రులు రాధాబాయి-జయసింగ్ ఆబాసాహెబ్ ఘూట్గేలు.సాహూ తండ్రి జయసింగ్ ఆబాసాహెబ్ ఘూట్గే కాగల్ సంస్థానానికి అధిపతి.సాహూ తల్లి రాధాబాయి ముధోల్ మహారాజ్ తనయ.1894 నుండి 1922 వరకు ఛత్రపతి సాహూ కొల్హాపూర్ సింహాసనాన్ని 28 సంవత్సరాలు పరిపాలించారు. అతను విద్యావంతులైన విద్యార్థులకు తగిన ఉపాధిని కూడా కల్పించాడు,చరిత్రలో మొట్టమొదటి ధృవీకృత చర్య (బలహీన వర్గాలకు 50% రిజర్వేషన్) కార్యక్రమాలను సృష్టించాడు.ఉపాధి కల్పించడానికి 1906 లో సాహూ ఛత్రపతి వీవింగ్ మరియు స్పిన్నింగ్ మిల్లును ప్రారంభించాడు.వివిధ జాతులు మరియు మతాల కోసం అతను హాస్టళ్లను స్థాపించాడు.వెనుకబడిన కులాల నుండి పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం షాహు అనేక స్కాలర్షిప్లను ప్రవేశపెట్టాడు.తన రాష్ట్రంలో అందరికీ తప్పనిసరి ఉచిత ప్రాథమిక విద్యను ప్రారంభించాడు.జ్యోతిబా పులే రచనల ద్వారా షాహు ప్రభావితమయ్యాడు మరియు పులే చేత ఏర్పడిన సత్య షోధక్ సమాజ్ ను దీర్ఘకాలంగా పోషించాడు. అంటరాని కులాల కోసం ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ల వ్యవస్థను ప్రవేశపెట్టాడు (బహుశా మొదటిది) అందుకే అతని భారతదేశ రిజర్వేషన్ల పితామహుడు కీర్తించారు.అతను కులాంతర వివాహం చట్టబద్ధం చేశాడు మరియు మహిళలకు విద్యను అందించడానికి పాఠశాలలను స్థాపించాడు.మహిళల విద్య అనే అంశంపై కూడా గట్టిగా మాట్లాడాడు,1917 లో వితంతు పునర్వివాహాన్ని చట్టబద్ధం చేశాడు మరియు బాల్యవివాహాలను ఆపే ప్రయత్నాలు చేశాడు.వ్యాయామశాలలు మరియు కుస్తీ పిచ్లను ఏర్పాటు చేశాడు.యువతలో ఆరోగ్య స్పృహ యొక్క ప్రాముఖ్యతను ఎత్తి చూపాడు.యువకుడైన అంబేద్కర్ యొక్క గొప్ప తెలివితేటలు మరియు అంటరానితనం గురించి అతని విప్లవాత్మక ఆలోచనలతో మహారాజు బాగా ఆకట్టుకున్నాడు.1920 మార్చి 21%-%22 మధ్య కాలంలో అంటరానివారి శ్రేయస్సు కోసం వారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు మరియు సమాజంలోని వేరుచేయబడిన విభాగాల మెరుగుదల కోసం పనిచేసే నాయకుడు అంబేద్కర్ అని షాహు అంబేద్కర్ను చైర్మన్గా చేశారు.అతను అంబేద్కర్కు 2,500 రూపాయలు,1921 జనవరి 31 న తన వార్తాపత్రిక 'మూక్నాయక్' ను ప్రారంభించినప్పుడు సహకారం అందించారు.సాహూ మహారాజ్ 1922 మే 6 న ముంబైలో నిర్యాణం చెందారు అని వివరించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్.ఈ ఆదివారం రోజు సూక్తి చెప్పారు లలిత్:మనస్సును పెంపొందించుకోవడం మానవ ఉనికి యొక్క అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ మాటలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మేకల దాసు(అధ్యక్షుడు,అంబేద్కర్ యువజన సంఘం),కడుపోల మల్లేష్(మాజీ కౌన్సెలర్,ఘట్కేసర్ మున్సిపాలిటీ),కట్కూరి నర్సింగ్ రావు, సలీమ్ పాషా,మీసాల రాజేష్ కుమార్,కఫీయుద్దీన్,ఎం ఏ ఖలీల్, ఎం డీ అక్బర్ పాషా,అక్బర్, ఫరూక్, నయీముద్దీన్, పాషా భాయ్, జబ్బార్, మాసూమ్, ఫాసి, రఫీ, విజయ్, కడుపోల రాజు, బోడు నర్సింగ్ రావు,ఈ జగదీష్, కృష్ణంరాజు, ఎస్ వినోద్ కుమార్, సి.నిఖిల్, ఇ విష్ణు, జె అఖిల్, బి వివేక్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటడానికి బెంబేలు ఎత్తుతున్న పాద చారులు,,ద్విచక్ర వాహనదారులు

- వరుస ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

జనసముద్రం న్యూస్,పోర్ట్ ఏరియా,విశాఖపట్నం,జూన్23



కాన్వెంట్ జంక్షన్ నుంచి నాల్కో ట్యాంక్ లకు మరియు ,వైజాగ్ సి పోర్ట్, వో హెచ్ సి,పోర్ట్ ఆర్ అండ్ డి యార్డ్, కేఆర్ అండ్ సన్స్, బొత్ర,డాల్ఫిన్ గోడౌన్స్ వెళ్ళే మార్గంలో హిందూ స్మశాన వాటికను దాటుకొని ముందుకు వెళ్ళే మార్గంలో ఎస్సార్ కంపెనీ వైపునుంచి కాన్వెంట్ జంక్షన్ వైపుకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై నుంచి అతి వేగంగా వొచ్చే భారీ వాహనాల. కారణంగా ఈ ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రమాదాల కారణంగా కొందరు గాయాల బారిన పడుతుండగా,,మరి కొందర్ తమ యొక్క ప్రాణాలను కోల్పోతున్నారు అని ఇటు వైపుగా నిత్యం రాకపోకాలు సాగించే కార్మికులు చెబుతున్నారు,, ఎస్సార్ వైపునుంచి కాన్వెంట్ జంక్షన్ కు వెళ్ళే ఫ్లై ఓవర్ బ్రిడ్జి కి కొంత ఎదురుగా కుడి వైపుకు మరో బ్రిడ్జి ఉంది అని బ్రిడ్జి వైపుగా పోర్ట్ జిసిబి,ఈస్ట్ యార్డ్, ఆర్11,ప్రాంతాలకు కార్గో సప్లై చేసే వాహనాలు ఈ బ్రిడ్జి పైనుంచి రాకపోకలు సాగిస్తున్నాయి అని చెబుతున్నారు,,ఎస్సార్ బ్రిడ్జి పై నుంచి వొచ్చే వాహనాలు కొన్ని కాన్వెంట్ జంక్షన్ వైపుగా వెళుతూ ఉంటాయి,,అని మరి కొన్ని వాహనాలు(కంటైనర్ భారీ వాహనాలు)ఇదే బ్రిడ్జి కి కొంత ఎదురుగా కుడి వైపు నా వున్న బ్రిడ్జి వైపుగా వెళుతూ ఉంటాయి అని చెబుతున్నారు,,కుడి వైపు ఎదురుగా ఉన్న బ్రిడ్జి పైకి వెళ్ళే వాహనాల తోనే ఇబ్బందులు ఎదురవుతున్నయి,,అని ఆ వాహనాల వలనే నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి అని పలువురు కార్మికులు,, చెబుతున్నారు,,ఎదురుగా రెడ్ సిగ్నల్ లైట్ వున్న డ్రైవర్ లు ఎవరు ఆ సిగ్నల్ పట్టించుకోకుండా వేగంగా వాహనాలను నడుపుతూ ఉంటారని,,దాని ఫలితంగా ఈ ప్రాంతంలో నిత్య. ప్రమాదాలు జరుగుతున్నాయి అని చెబుతున్నారూ,,ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేస్తే కొంత మేర ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని కొంత మంది కార్మికులు చెబుతున్నారు,, ఇప్పటికైన సంబంధిత పోర్ట్, పోలీస్ అధికాలు,, ఈ ప్రాంతంలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండ తగిన చర్యలు తీసుకోవాలని తామంతా కోరుకుంటున్నామని చెప్పారు,,

## మామిడాడ లో నూతనము గగన్ బ్యూటీ పార్లర్ ప్రారంబోత్సవం

జనసముద్రంన్యూస్: జూన్:22



అనపర్తి నియోజకవర్గం పెదపూడిమండలం, గొల్లల మామిడాడ పాటి మీద మహిళలు కు అందరూ కు అందు బాటు లో ఉండే అతి విశాల మయిన ప్రాంతం లో గగన్ బ్యూటీ పార్లర్ ను, శ్రీవిద్య(కాస్మొటాలిజిస్ట్ )నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి రాజమండ్రి కి చెందిన ప్రముఖ హ్యాపీ బ్యూటీ అకాడమి అధినేత వనజ ముఖ్య అతిధిగా విచ్చేసి ఈ గగన్ బ్యూటీ పర్లేల్ ప్రారంభించడం జరిగింది. వనజ మాట్లాడుతూ తన దగ్గర శిస్యురాలు గా నేర్చుకొని ఈ రోజు తన సొంతం గా ఈ పార్లేల్ ఏర్పాటు చెయ్యడం నాకు చాలా సంతోషం గా ఉంది అని ప్రతీ ఒక్కరు శ్రీ విజయ ని ఆదర్శం గా తీసుకొని తమ కు తాము గా మనం అనుకున్న గోల్ ని విజయవంతం గా చేసుకోవాలి అని మరొక సారి నా శిస్యురాలు ప్రారంబోత్సవ ని కి రావడం చాలా సంతోషం గా ఉంది అన్నారు. గగన్ బ్యూటీ పార్లేల్ అధినేత శ్రీ విజయ(కాస్మొటాలిజిస్ట్ )మాట్లాడుతూ మామిడాడ గ్రామం లో పాటి మీద ఈ రోజు గగన్ బ్యూటీ పార్లల్ నిర్వహించడం చాలా సంతోషం గా ఉంది అని మహిళా లు అందరూ కి ఎంతో ఆహ్లాద కారమయినా వాతావరణం లో మీకు గగన్ బ్యూటిఫుల్ సేవలు అందచేయబడును మా దగ్గర అన్ని రకములు ఫేషియల్, కార్బన్ పీల్, పర్మినెంట్ ఇబ్రోస్, బ్రైడేల్ మేకప్స్, బ్రేడిల్ మేహిండిస్, శారీ డ్రీపింగ్, శారీ ప్రీ ప్లే టింగ్, నైయిల్ ఆర్ట్స్, హెడ్ మసాజ్, మేనిక్యూర్, పెడిక్యూర్, ఇయర్ లేప్, హైడ్రా ఫిషయల్ మా ప్రత్యేక త తక్కువ రేట్ లు లో సామాన్యులు కు అందుబాటులో ఉండే లా మేము ఏర్పాటు చేసాం అని ఈ ఏర్పాటు కు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషి లు కు అలాగే మా గురువు, హ్యాపీ బ్యూటీ అకాడమీ అధినేత వనజ మేడం వచ్చి వారు చేతులు మీదుగా గా ప్రారంభించాడం చాలా సంతోషం గా ఉంది అందరూ కి కృతజ్ఞతలు తెలియచేశారు.

## నయవంచనకు గుర్రైన యువతి- మదనపల్లి..

- పెళ్లి చేసుకుంటానని ఏడేళ్ల పాటు సహజీవనం
- పెళ్లి చేసు కోనని మొహం చాటేసిన ప్రియుడు
- అవమానం తాళలేక ఆత్మహత్యకు యత్నించిన యువతి

జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 23:-



నువ్వు లేకుంటే బ్రతకలేనని నమ్మించాడు. వెంటబడి ప్రేమించమని వేధించాడు. ప్రేమ పేరుతో లొంగ దీసుకుని ఏడేళ్ల పాటు సహజీవనం చేశాడు. తన ఇంట్లోనే అద్దెకి ఉంచుకుని హ్యాపీగా కాలం గడిపేశాడు. మోజు తీరాక మొహం చాటేసాడు. తనను పెళ్లి చేసుకో అని అడిగిన ప్రియురాలికి కుదరదని తెగేసి చెప్పేశాడు. దీంతో మోసపోయానని ఆ అబల తల్లి దండ్రులకు చెప్పుకోలేక.. తలెత్తుకుని బయట తిరగలేక. చావే చరణ్యం అనుకుంది. లక్ష్మణ రేఖలు తెచ్చి పొడి చేసుకుని నీళ్లలో కలిపి తాగేసి ఆత్మహత్యకు యత్నించింది. తల్లి దండ్రులు గమనించి బాధితురాలిని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి, బిడ్డ ప్రేమ వ్యవహారంపై ఏం జరిగిందో ఆరా తీసిన తల్లి దండ్రులు షాకయ్యారు. తల్లి కువైట్ లో ఉండగా తండ్రి ఆటో నడుపుకుంటూ నిర్లక్ష్యంగా వదిలేసిన పాపానికి ఇంటి యజమాని ఇచ్చిన బహుమతితో ఆస్పత్రి పాలై చికిత్స పొందుతున్న బిడ్డ స్థితిని చూసి అర్థంకాక ఆ పేద తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటున్నారు. ఆదివారం మదనపల్లెలో వెలుగు చుసిన ఘటనపై బాధితురాలి కుటుంబీకులు, పోలీసుల కథనం.. స్థానిక గొల్లపల్లిలో ఉండే ఆంజప్ప కొడుకు మహేంద్ర తన ఇంటిలో అద్దెకు ఉంటున్న ఆటో డ్రైవర్ రెడ్డప్ప కూతురు శృతి (20) ని ప్రేమ పేరుతో దగ్గర చేసుకున్నాడు. ఏడేళ్ల పాటు సహ జీవనం చేసి ఇప్పుడు పెళ్లి చేసుకోన నడంతో తనే సర్వస్వం అనుకొన్న శృతి తట్టుకోలేక పోయింది. గర్భం దాల్చిన సమయంలో బిడ్డను పోగొట్ట మన్నప్పుడు ప్రియుని అసలు రంగును పసిగట్టలేని ఆ పసికందుకు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా బతుకు మారడంతో, తనకు చావే చరణ్య మనుకుంది. దగ్గరలో ఉన్న అంగడికి వెళ్లి రిల్లలు, చీమల్ని చంపడానికి ఉపయోగించే లక్ష్మణ రేఖలు తెచ్చి పొడి చేసుకుని, తాగి ఆత్మహత్యకు యత్నించింది. తీవ్ర కడుపు నొప్పితో కొట్టు మిట్టాడు తుండగా కుటుంబీకులు గమనించి బాధితురాలని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, మెరుగైన వైద్యం అందించడంతో కోలు కుంటూ ఉంది. జరిగిన మోసాన్ని తలుచుకుని కుమిలిపోతూ... తనకు న్యాయం చేయాలని చేతులు జోడించి ప్రాధేయ పడుతోంది. తల్లిదండ్రులు సైతం తమ బిడ్డకు న్యాయం చేయాలని పోలీసులను ఆర్తిస్తున్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో,కళాశాలలో అధిక ఫీజుల దోపిడి అరికట్టాలని ప్రభుత్వంనియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు ప్రజా సంఘాల డిమాండ్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 23)



సిఐటియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలో జూనియర్ కళాశాలలో ఫీజుల అధిక ఫీజుల దోపిడిని బుక్స్ పేరుతో,యూనిఫామ్ పేరుతో,అడ్మిషన్ పేరుతో అధిక ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు జిల్లా డీఈవో కలెక్టర్ స్పందించి ప్రైవేటు పాఠశాలలు కలశాలలపై చర్య తీసుకోవాలని అనుమతి లేని పాఠశాలలపై కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ప్రభుత్వ నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బడిబాట కార్యక్రమాని నిర్వహించడమే కాదు ప్రభుత్వ ఉద్యోగులు,పిల్లలు ఎంపీ,ఎమ్మెల్యే ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ అందరు ప్రభుత్వ బడులలో వారి పిల్లల్ని చేర్పించాలని అప్పుడే నిజమైన బడిబాట కార్యక్రమానికి ఉపయోగం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం విద్యకు అధిక నిధులు కేటాయించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సా చంద్రయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఇష్టానుసారంగా ఫీజులు దోపిడిని చేస్తూ అడ్మిషన్ పేరుతో స్టేషనరి పేరుతో దీంతో ఒక్కొక్క విద్యార్థితో,విద్యార్థుల తల్లిదండ్రులకు అనేక భారం అవుతున్న పరిస్థితి ఉందని,వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉందని తక్షణమే ఫీజుల నియంత్రణ విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని పేద,మధ్యతరగతి కుటుంబంలో ఉన్నటువంటి విద్యార్థులు చదువుకోవాలంటే చదువుకు దూరమయ్యే పరిస్థితి కనపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కే. చంద్రయ్య. కెఎన్‌పిఎస్ జిల్లా నాయకులు జీ. రత్నం తధితరులు పాల్గొన్నారు.

## అనంతపురం గంగమ్మ జాతర లో గజ పూజలో పాల్గొన్న మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 23

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన అనంతపురం గంగమ్మ తల్లి ఆవరణంలో శనివారం రాత్రి నెల నుంచి కోలాటం నేర్చుకుని శనివారం రాత్రి గజ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి హాజరయ్యారు రౌతు రమ్య శివశంకర్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మండిపల్లె నిచ్చిన నాగిరెడ్డి లక్కిరెడ్డిపల్లె మండలం ఇన్చార్జి యనమల మదన్మోహన్ పాల్గొన్నారు ముత్యాల నాగిరెడ్డి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించి కోలాట ప్రదర్శనను తిలకించారు ఈ కార్యక్రమంలో ఆదిమూలం రామచంద్ర, ఓబులేసు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీనాయక్, అంగడి రమణ, బత్తల రామ, చికెన్ సెంటర్ వేణు, చలపతి, సహదేవ, వాటర్ ప్లాంట్ మనీ, ఆదిమూలం రెడ్డి శేఖర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని తిలకించి, విజయవంతం చేయడం జరిగింది.





## ముటుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, జూన్ 23





11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఉదయం 6గం.ల నుండే యోగా దినోత్సవ వేడుకలు ప్రారంభం అయ్యాయి. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు చూపించిన విధంగా యోగా ఆసనాలు వేయడం జరిగింది. అనంతరం విద్యార్దిని, విద్యార్థులకు తినటానికి ఉప్మా అందజేశారు. ఈ యోగా వేడుకల కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూన్ 23 ద్వారకాతిరుమల.





ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయంలోనికి భక్తులు రద్దీ సెలవు రోజు కావడంతో ఆదివారంనాడు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు శ్రీవారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది శ్రీ వైకుంఠ క్యూ కాంప్లెక్స్ నాలుగు కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి ఆలయానికి వచ్చిన భక్తులు ముందుగానే కేశఖండశాలలో మొక్కుబడులు తీర్చుకున్నారు దర్శనానంతరం వారంతా స్వామివారి ఉచిత అన్న ప్రసాదు స్వీకరించారు అలాగే స్వామివారి నిత్య కళ్యాణం లో 107 జంటలు పాల్గొన్నారు భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి అలాగే ఆలయ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

## 90 %(శాతం) సబ్సిడీ ద్వారా 1318 రకం వరి విత్తనాల ప్యాకెట్లు రైతులకు పంపిణీ

- సర్పంచ్ కొమరం లక్ష్మి దేవి,ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర.

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 23



అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవి పట్నం మండలం,శరభ వరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆదివాసి గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీ ద్వారా 1318 రకం వరి విత్తనాలు పంపిణీ చేసామని శరభ వరం గ్రామపంచాయతీ సర్పంచ్ కొమరం లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా శరభ వరం,దేవారం ఎంపీటీసీ సభ్యులు,వై. ఎస్. ఆర్. సి. పి యూత్ కన్వీనర్ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ....ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీ ద్వారా వరి విత్తనాలు పంపిణీ చేస్తుంది.వరి విత్తనాలు కావల్సిన ప్రతి ఆదివాసి గిరిజన రైతులందరూ సంబంధిత ధ్రువపత్రాలు తీసుకువచ్చి అగ్రికల్చర్ అసిస్టెంట్ కి ఇచ్చి రైతు సేవ కేంద్రం నుండి వరి విత్తనాల ప్యాకెట్లు తీసుకు వెళ్లాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కేతమల్ల వెంకన్న బాబు,వైఎస్ఆర్సిపి నాయకులు కొమరం శ్రీనివాస్ దొర,టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ముంద్రు మధుసూదన్ రావు,టిడిపి మండల మాజీ ప్రసార కార్యదర్శి జొన్నల శ్రీనివాస్ కుమార్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు(నాని),కొమరం బాలకృష్ణ దొర,కొమరం శ్రీరామ్ సాగర్ దొర,మాజీ సర్పంచ్ తుర్రం పెంటన్న దొర,టిడిపి సీనియర్ నాయకురాలు కుర్సం పేరమ్మ,మాజీ ఆదర్శ రైతు కుంజం తాతాజీ,మాజీ ఎంపిటిసి సభ్యులు మడకం శ్రీనివాసు దొర,కొమరం నాగన్న దొర,చవలం విద్యా సాగర్ దొర,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు

రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 23:



జిల్లా ప్రజలు సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి వలలో పడవద్దని జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయు డు హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల ద్వారా ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండటానికి ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ వివరించారు. ముఖ్యంగా, గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఏపీకె ఫైల్స్, జీమెయిల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. లాటరీ తగిలిందని, బహుమతులు వచ్చాయని చెప్పే మోసపూరిత సందేశాలను నమ్మవద్దని కోరారు. అలాగే, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ లావాదేవీలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, సురక్షితమైన వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలని ఎస్పీ నొక్కి చెప్పారు. అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని, తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లు అనుమానం వస్తే, వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలను కోరారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పోలీసులు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సైబర్ మోసాలను నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం లో 5 తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ జరుగును

● ప్రిన్సిపాల్ వివి వరప్రసాద్

**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 23**



అన్నమయ్య జిల్లా, రామాపురం మండలం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, రామపురం లో ఆరవ తరగతి, ఏడవ తరగతి, ఎనిమిదో తరగతి మరియు తొమ్మిదో తరగతిలో లో మిగిలి ఉన్న భర్తీ కానీ సీట్ల కొరకై కౌన్సిలింగ్ ప్రక్రియ అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్ట పల్లె గ్రామం గంగనేరు క్రాస్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల నందు జూన్ 25 న ఉదయం 9 .30 గంటలకు వ్రాత పరీక్ష జరుగుతుందని . ఈ పాఠశాల యందు ఆరవ తరగతి, ఏడవ తరగతి, ఎనిమిదో తరగతి మరియు తొమ్మిదో తరగతిలో చేరుటకు ఆసక్తిగలవారు జూన్ 25 న ఉదయం 9 .30 గంటలకు రామాపురం మండలం లోని గంగనేరు క్రాస్ వద్ద వున్న గురుకుల పాఠశాల యందు వ్రాత పరీక్ష హాజరు కావలసినదిగా ప్రిన్సిపల్ వర ప్రసాద్ తెలిపారు. కావున ఈ పాఠశాల యందు చేరుటకు ఆసక్తి కలిగిన వారు పై తెలిపిన పరీక్ష కొరకై దరఖాస్తులను పాఠశాల యందు సోమవారం మధ్యాహ్నం 2 గంటల లోపల ఇవ్వవలసినదిగా తెలపడం అయినది. ఐదవ తరగతిలో మిగిలి ఉన్న భర్తీ కానీ సీట్ల కొరకై కౌన్సిలింగ్ ప్రక్రియ కడప కడప చిన్న చౌక్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు జూన్ 26 న ఉదయం 9 గంటలకు కౌన్సిలింగ్ జరుగుతుందని . ఈ పాఠశాల యందు ఐదో తరగతి నందు అర్హత పరీక్ష ను వ్రాసి ఆసక్తిగలవారు జూన్ 26న కడపలో జరుగు కౌన్సిలింగ్ నకు హాజరు కావాలి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ / బైపిసి లో మిగిలి ఉన్న భర్తీ కానీ సీట్ల కొరకై కౌన్సిలింగ్ ప్రక్రియ కడప కడప చిన్న చౌక్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు జూన్ 27 న ఉదయం 9 గంటలకు కౌన్సిలింగ్ జరుగుతుందని, ఈ పాఠశాల యందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ / బైపిసి నందు అర్హత పరీక్ష వ్రాసిన ఆసక్తి కలిగిన వారు జూన్ 26న కడపలో జరుగు కౌన్సిలింగ్ నకు హాజరు కావలసినదిగా ప్రిన్సిపల్ వి. వి. వర ప్రసాద్ తెలిపారు. కావున ఈ పాఠశాల యందు చేరుటకు కేవలం అర్హత పరీక్ష వ్రాసిన ఆసక్తి కలిగిన వారు మాత్రమే పై తెలిపిన కౌన్సిలింగ్ నకు హాజరు కావలసిందిగా తెలపడం అయినది.

## గుడివాడలో టిడిపి జెండా తప్ప... మరో జెండాను ఎగరనివ్వను:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్.23.**



ఎమ్మెల్యేగా వెనిగండ్ల రాము ప్రమాణస్వీకారం చేసి ఏడాది పూర్తి కావడంతో.....టిడిపి శ్రేణుల సంబరాలు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి.... వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏడాది నా ప్రయాణాన్ని నిజాయితీతో కొనసాగించా... అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్న సొల్లు వాగుళ్ళు వాగే వారి మాటలు పట్టించుకోను.... ప్రజలు చూపించే ప్రేమ నా నిజాయితీకి నిదర్శనం నేను ఏడాదిగా ప్రజల మధ్య తిరిగినన్ని రోజుల్లో పదో వంతు కూడా.....20 ఇయర్స్ ఇండస్ట్రీ తన రాజకీయ జీవితంలో తిరిగి ఉండడు మేము అనే భావనతోనే ముందుకు సాగుతున్న... మీకు కళ్ళ ముందు కనిపిస్తున్నదే నేను.... నా వెనక సపరేట్ ఎజెండా అంటూ ఏమి లేదు కూటమి ప్రభుత్వం కలకాలం వర్ధిల్లాలి.... గుడివాడ నియోజకవర్గంలో ఎన్ని దశాబ్దాలు గడిచిన టిడిపి జెండాను తప్ప మరో జెండాను ఎగర నివ్వనని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఎమ్మెల్యేగా ఏడాది నా ప్రయాణంలో ఆటుపోట్లు ఎదురైనా నిజాయితీగా కొనసాగించానని, ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమే తన నిజాయితీకి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా వెనిగండ్ల రాము ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తి కావడంతో టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో టిడిపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ ఎమ్మెల్యే రాము పార్టీ నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు... అసెంబ్లీ నిబంధనల కారణంగా వెనిగండ్ల రాము అనే నేను అని ప్రమాణస్వీకారం చేశానని.... నా మనసులో మేము అని ప్రమాణ స్వీకారం చేయాలని అనుకున్నట్లు ఆయన చెప్పారు. నా అనే భావన నాలో ఎప్పుడూ ఉండదని, అందరం కలిస్తేనే గుడివాడలో అపూర్వ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఏడాది నా ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని... కొందరు పనిగట్టుకుని చేసే సొల్లు వాగుల్లను నేను పట్టించుకోనని, నిజాయితీగానే ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. ప్రజలు చూపించే ప్రేమే నా నిజాయితీకి నిదర్శమని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. గుడివాడ నియోజకవర్గంలో ఎన్ని ఎన్నికలు వచ్చినా గెలుపు తెలుగుదేశం పార్టీకి మాత్రమే సొంతం అయ్యేలా ఈ నాలుగేళ్లు కష్టపడి పని చేస్తానన్నారు. గుడివాడలో తెలుగుదేశం జెండా తప్ప మరో జెండా ఎగనిచ్చే ప్రసక్తి ఉండదని ఆయన జోస్యం చెప్పారు. కూటమి ప్రభుత్వంలో కష్టపడే పని చేసే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, మనందరి మధ్య అపోహలు సృష్టించేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని.... వారి కుతంత్రాలను అందరం ఐక్యంగా ఉంటూ తిప్పి కొడదామని కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. అమెరికా వెళ్ళిన రెండు సందర్భంలో తప్ప, వారానికి ఆరు రోజులపాటు ప్రజల మధ్య ఉంటూ, ప్రజల మంచి కోసం పనిచేస్తున్నానన్నారు. నేను ఏడాది కాలంలో తిరిగిన రోజుల్లో కనీసం 10% కూడా 20 ఇయర్స్ ఇండస్ట్రీ తన రాజకీయ జీవితంలో తిరిగి ఉండడని ఎమ్మెల్యే రాము ఎద్దేవా చేశారు. గుడివాడలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగానే తాను బైక్ పై తిరుగుతున్నానన్నారు. నేను మీకు కనిపిస్తున్నదే నిజమేనా రాము అని నా వెనకాల ఎటువంటి ఎజెండా ఉండదని ఆయన స్పష్టం చేశారు. గుడివాడ అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామని, కూటమి ప్రభుత్వం కలకాలం వర్ధిల్లాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునరుద్ఘాటించారు. పదవులు కంటే తెలుగుదేశం కార్యకర్తగానే నాకు సంతోషంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహన్రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు పొట్లూరు రవి,చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, నియోజకవర్గ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు కోసం.. యోగాంధ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మెప్పు, గిరిజన పిల్లలకు కష్టాలు

● అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 23**




అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి వివరాల్లోకి వెళితే??? యోగాంధ్ర కార్యక్రమానికి 26 వేలకు పైగా గిరిజన విద్యార్థుల తరలింపు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి విమర్శ గిరిజన విద్యార్థుల చావులను ఆపాలి, సంక్షేమ హాస్టల్స్ లో హెల్త్ వర్కర్స్ లను నియమించాలి. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఏపి రాష్ట్ర ప్రభుత్వం గిన్నిస్ రికార్డ్స్ కోసం గిరిజన విద్యార్థిని, విద్యార్థులతో వైజాగ్ తీసుకు వెళ్లి ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరులో ఆదివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అల్లూరి జిల్లా సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన గొప్పల కోసం, మోడీ మెప్పు కోసం, మరీ ముఖ్యంగా గిన్నిస్ రికార్డు కోసం వేల మంది గిరిజన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. అనేక మంది గిరిజన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల నుండి, ప్రభుత్వ గిరిజన సంక్షేమ హాస్టల్స్ నుండి యోగాంధ్ర కార్యక్రమానికి అర్ధరాత్రి 2:00 గంటలకు బస్సుల్లో తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో విద్యార్థులకు నిద్రించడానికి సరైన సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే రీతిలో రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు పిల్లలను తరలిస్తారా అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? అనేక సంవత్సరాలుగా గిరిజన విద్యార్థులు సంక్షేమ హాస్టల్స్ లో పౌష్టికాహారం అందక ఇబ్బంది పడుతున్నారని, ముందుగా కూటమి ప్రభుత్వం గిరిజన విద్యార్థులని రక్తహీనత నుండి దూరం చేయమని అన్నారు. గిరిజన విద్యార్థులకు జ్వరం, వాంతులతో బాధపడితే హాస్పిటల్స్ కు తరలించడానికి హెల్త్ వర్కర్లు, అంబులెన్స్ లు ఉండవు కానీ యోగా ఆంధ్రకు మాత్రం ప్రత్యేకమైన బస్సులు ఏర్పాటు చేశారని అన్నారు. నిజంగా ప్రభుత్వానికి గిరిజన విద్యార్థుల మీద చిత్తశుద్ధి ఉంటే ఆ ప్రాంతాల్లో స్పోర్ట్స్ స్కూల్స్ ప్రారంభించాలని డిమాండ్ చేసారు. యోగాంధ్రా కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మాట్లాడుతూ వేల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో హాజరవ్వడం పై హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ముందు గిరిజన విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, హెల్త్ వర్కర్లను ఏర్పాటు చేసిన రోజున గొప్పలు చెప్పుకోండి అని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడితే ఏఐఎస్ఎఫ్ గా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ, నాయకులు తనీష్, నాగరాజు, రావణ్ తదితరులు పాల్గొన్నారు..

## మాజీ సర్పంచ్ గురిగింజకుంట వెంకటరమణ నాయుడు దశదిన ఖర్మ కాండలో నివాళులు అర్పించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**సుండుపల్లె జనసముద్రం న్యూస్ జూన్ 23**



రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి మండలం చిన్నగొల్లపల్లె గ్రామం అప్పయ్యగారి పల్లె వాస్తవ్యులు గురిగింజకుంట శివ ప్రసాద్ నాయుడు(గుట్ట బాబు) టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ తండ్రి మాజీ సర్పంచ్ గురిగింజకుంట వెంకటరమణ నాయుడు గారి దశదిన ఖర్మ కాండలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి టీడీపీ నాయకులతో కలిసి నివాళులు అర్పించినారు.

## డికేటి ఆన్ లైన్ నమోదులో విఆర్వో కృష్ణప్పా సస్పెండ్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 23**

మండలంలోని లక్కిరెడ్డిపల్లె టౌన్ కి సంబంధించిన వీఆర్వో కృష్ణప్పా ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ శ్రీధర్ చామకూరి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. టౌన్ పరిధిలోని సర్వే నంబర్ 705/2 లోని రెండు ఎకరాల డీకేటి భూమిని ఆన్ లైన్ లో నమోదు చేసిన విషయం పై కలెక్టర్ కి పిర్యాదు చేయగా ఆ మేరకు విఆర్వో ను విధుల నుండి తొలగించినట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారనీ తెలిపారు.సాయిలీల పిర్యాదు మేరకు తమ భూమిని మరొకరీ కి రిజిస్టేషన్ పేరుతో ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని ఆ మేరకు విఆర్వో కృష్ణప్పా ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.

## అరిఫ్ కుమారుడి ఒడుగుల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 23**



రామాపురం మండలం చిట్లూరు గ్రామం పక్కీర్ పల్లి లో వుండే అరిఫ్ కుమారుడి ఒడుగులకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పాల్గొన్నారు అయోధ్య పురం సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి సర్పంచ్ రామంజులు, మాజీ ఎంపీటీసీ హరినాథ్ రెడ్డి నాగిరెడ్డి. నారాయణరెడ్డి, నాగిరెడ్డి. విశ్వనాథరెడ్డి, గాలివీటి. ప్రవీణ్ కుమార్ డే అయోధ్య పురం పవన్ కుమార్ రెడ్డి, మైనార్టీ నాయకులు రసూల్ ఖాన్, వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల. విజయభాస్కర్, మాజీ ఎంపీటీసీ శివశంకర్, మల్లెపు బాబు తదితరులు పాల్గొన్నారు



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..

**జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి.జూన్.23.**

విజయవాడ యార్లగడ్డ బాంక్వెట్ హాల్ లో జరిగిన మస్తాన్ (మొవ్వ తాసిల్దార్ ) మనవడి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్న పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వారితో పాటు నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 23న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

● అర్జీలను meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు.....

● అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు....

● ....జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 23**

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 23న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.



## మరణించిన కుటుంబ సభ్యులన పరామర్శించిన ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. జూన్.23.**

పమిడిముక్కల మండలం అగినపర్రు శివారు బొడ్డువాని గూడెంలో కుంపటి సురేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వారితో పాటు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిఖా వేడుకలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 23**



రాయచోటి పట్టణం సాయిశుభా ఫంక్షన్ హాల్ హాల్లో ఆదివారం రోజు జరిగిన రాయచోటి పట్టణం కొత్తపల్లి మహమ్మద్ పురా స్ట్రీట్ వాస్తవ్యులు షేక్ జిలాన్ బాషా కుమారుడు షేక్ ఫాజిల్ అర్షద్ వెడ్స్ నూర్ - ఏ - ఐన్ నిఖా వేడుకలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహేశ్వరంలో ఉన్న రైతులు రైతులు కాదా.

- రైతులను నమ్మించి మోసం చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ నమ్మి మోసపోయిన తెలంగాణ ప్రజలు
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- కాంగ్రెస్ నుండి సబితమ్మ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన
- సీనియర్ నాయకుడు మర్యాద రాఘవేందర్ రెడ్డి
- గులాబీ మాయంగా మారిన మాన్ సాన్ పల్లి





**మహేశ్వరం, జనసముద్రం ప్రతినిధి:**

మహేశ్వరం లో ఉన్న రైతులు రైతులు కాదా అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మాన్ సాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి భారీగా టిఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఏర్పాటు చేసిన బహిరంగ సభను సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాన్ సాన్ పల్లి గ్రామంలో సీనియర్ నాయకుడు మర్యాద రాఘవేందర్ రెడ్డి ఆయన అనుచరులు భారీ ఎత్తున సబితా ఇంద్రారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. మహేశ్వరంలో కాంగ్రెస్‌పార్టీకిగట్టిఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి బాధపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పటి నుంచి రాష్ట్రంలో పేద ప్రజలకు ఒక్క సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు అమలు చేస్తామని చెప్పి గెలిచిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు రైతు బంధు వేసి ఎన్నికల తర్వాత మర్చిపోతారని అన్నారు. మహేశ్వరంలో ఉన్న రైతులకు రైతు బంధు ఆపివేశారని మహేశ్వరం రైతులు రైతులు కాదని రేవంత్ రెడ్డిని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రైతులను నమ్మించి మోసం చేయడం అలవాటుగా మారింది అన్నారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. వృద్ధులకు పెన్షన్ 4000 ఇస్తామని ఎందుకు ఇవ్వలేదని అన్నారు. మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు ఎందుకు అకౌంట్లో వేయలేదని ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆమె అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కూడా కాంగ్రెస్ పార్టీ కుట్రలో ఒక భాగమని అన్నారు. ఎన్నికల ముందు ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించి స్థానిక ఎన్నికల తర్వాత ఇందిరమ్మ ఇండ్ల ఊసే ఉండదని అన్నారు. నన్ను నమ్ముకున్న మహేశ్వరం ప్రజలకు అండగా ఉంటానని ప్రతి ఒక సంక్షేమ పథకాలు,సమస్యలు పరిష్కరించేంత వరకు ప్రభుత్వంతో పోరాటం చేస్తానని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రాక్షస పాలన కొనసాగుతుందని పార్టీని నమ్మి మోసపోయానని అందుకే తిరిగి నా సొంత పార్టీ టిఆర్ఎస్ లో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెసులో ఉన్నన్ని రోజులు ఎలాంటి సంక్షేమ పథకాలు మా గ్రామ ప్రజలకు అందించలేకపోయారని బాధపడ్డారు అదే టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు నా గ్రామ ప్రజలకు అందించడం జరిగిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ మాయలో పడి మరోసారి మోసపోవద్దని రాఘవేందర్ రెడ్డి అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ప్రజలకు అందరు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇప్పుడు కరోనా కన్నా దారుణ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్, పి ఎస్ ఎస్ చైర్మన్ మంచి పాండు యాదవ్, నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి అరవింద్ శర్మ, వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య, లక్ష్మీ నరసింహ రెడ్డి , కామేష్ రెడ్డి , యాదగిరి గౌడ్ , అంబయ్య, పోల్కం బాలయ్య, మాన్ సాన్ పల్లి నాయకులు జాన్ రెడ్డి,బాలరాజు,చారి, ఆంజనేయులు నియోజకవర్గం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ పై పారదర్శకత ఉండాలి

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగంటి రాజ్ కుమార్

**జనసముద్రం న్యూస్ జూన్ 23**

సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శకత, అధికారులు జవాబుదారిగా ఉండాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగంటి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి 33 జిల్లాల నుంచి ఆర్టిఐ సాధన కమిటీ సభ్యులు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి




సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా అధ్యక్షులు మీసాల విజయ్, వర్ధన్నపేట రమేష్, భూపాలపల్లి సురేష్, 33 జిల్లాల సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ చిత్రంమంచు పర్వతాలలోని కేదార్నాథ్ క్షేత్ర దృశ్యం కాదు.

- భద్రాచలం దివ్య క్షేత్రం లోని దుస్థితి ఇది.
-ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రు లే దక్షిణ అయోధ్య భద్రాద్రి సమస్యలను పరిష్కరించాలి.

**జనసముద్రం న్యూస్ జూన్ 23**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

సుమారు 80 వేల మంది జనాభా దివ్య క్షేత్రం భద్రాచలం లో నివసిస్తుంటారు. ప్రతినిత్యం వేలాదిమంది భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించు నిమిత్తం భద్రాచలం వస్తుంటారు. దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్న భద్రాచలం పట్టణంలో గ్రామ పంచాయితీ వారుసేకరించిన చెత్తను ఏం చేయాలో తెలియక రామాలయం సమీపంలో కరకట్టపై వేస్తుండడం వల్ల తద్వారా వస్తున్న దుర్వాసనల వల్ల ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యరీత్యా పలు ఇబ్బందులు పడుతున్నారు.
కరకట్ట పైన వేసిన చెత్త
పెరిగిపోవడంతో ఆ చెత్తను తగలబెడుతున్నారు.
ఈ కారణంగా ఆ పొగ మంచు మేఘాలుగా గ్రామంలోకివస్తు0డ 0 తోఆపొగబాధను తట్టుకోలేక ఆసమీపప్రాంతప్రజలుఅనారోగ్యాలకుగురవుతున్నా రు.భద్రాచలంలో వస్తున్న ఈ సమస్యలకు అసలు కారణం రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం అన్ని విధాలుగా నష్ట పోవడమే?
భద్రాచలం పట్టణంలో 80% శాతం గ్రామం తెలంగాణాలో కలపగా 20% ఆంధ్రాలో కలవడం వల్ల మరియు భద్రాచలా నికి ఆయువు పట్టులా ఉన్న , ఎటపాక, పురుషోత్తపట్నం, సీతారాములు ఉష్ణోదక స్నానాలు ఆచరించిన ఉష్ణ గుండాల, రామభక్త సుగ్రీవ వారస సంతానం నివసిస్తున్న పిచ్చుకలపాడు పంచాయతీలు భద్రాచలం తో పాటు తెలంగాణాలో కలపకపోవడం వల్ల దివ్య క్షేత్రం భద్రాచలానికి ఈ పరిస్థితులు దాపురించాయని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు.
ఈవిషయాలు గత పదేళ్లుగా చర్చల్లోకి వస్తున్నప్పటికీ పట్టించుకునే నాధుడు లేక ఈ ప్రాంత ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు.
ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు గౌ.. శ్రీ చంద్రబాబు నాయుడు, గౌ.. శ్రీ రేవంత్ రెడ్డిఅత్యంత సన్నిహితులై నందున, కేంద్రంతో ఏపీ సీఎంకు గల చొరవతో కేంద్రాన్ని ఒప్పించి దక్షిణ అయోధ్యగా ఖ్యాతి గడించిన భద్రాచలం దివ్య క్షేత్రంలో పైన తెలిపిన4నాలుగుపంచాయతీలనువిలీనంచేసినట్లయి తే భద్రాచలం సమస్యలు పరిష్కారమవుతాయని ఆ విధంగా ఇరుముఖ్యమంత్రులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో,కళాశాలలో అధిక ఫీజుల దోపిడి అరికట్టాలని

### ప్రభుత్వంనియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు ప్రజా సంఘాల డిమాండ్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి**
**తాండూరు (జూన్ 23)**

సిఐటియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలో జూనియర్ కళాశాలలో ఫీజుల అధిక ఫీజుల దోపిడిని బుక్స్ పేరుతో,యూనిఫామ్ పేరుతో,అడ్మిషన్ పేరుతో అధిక ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు జిల్లా డీఈవో కలెక్టర్ స్పందించి ప్రైవేటు పాఠశాలలు కలశాలలపై చర్య తీసుకోవాలని అనుమతి లేని పాఠశాలలపై కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ప్రభుత్వ నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బడిబాట కార్యక్రమాని నిర్వహించడమే కాదు ప్రభుత్వ ఉద్యోగులు,పిల్లలు ఎంపీ,ఎమ్మెల్యే ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ అందరు ప్రభుత్వ బడులలో వారి పిల్లల్ని చేర్పించాలని అప్పుడేనిజమైన బడిబాట కార్యక్రమానికి ఉపయోగం




జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం విద్యకు అధిక నిధులు కేటాయించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సా చంద్రయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఇష్టానుసారంగా ఫీజులు దోపిడిని చేస్తూ అడ్మిషన్ పేరుతో స్టేషనరి పేరుతో దీంతో ఒక్కొక్క విద్యార్థితో,విద్యార్థుల తల్లిదండ్రులకు అనేక భారం అవుతున్న పరిస్థితి ఉందని,వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉందని తక్షణమే ఫీజుల నియంత్రణ విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని పేద,మధ్యతరగతి కుటుంబంలో ఉన్నటువంటి విద్యార్థులు చదువుకోవాలంటే చదువుకు దూరమయ్యే పరిస్థితి కనపడుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల హక్కుల పోరాటసంఘంజిల్లాఅధ్యక్షులుకే.చంద్రయ్య.కెవిఎన్పి ఎస్‌జిల్లానాయకులుజీ.రత్నంతధితరులుపాల్గొన్నారు.

## మిడ్ కాన్ 2025 పిన్, 9 నగరాలలో అతి పెద్ద జాతీయ జెండా ప్రదర్శన, అతి పెద్ద జాతీయ జెండా ప్రదర్శన





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

వాసవి క్లబ్ అంటేనే ఒక నమ్మకం ఒక గొప్ప విశ్వాసం.సేవకు ప్రతి రూపం అని నిదర్శనం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, తెలుగు తేజం శ్రీ బండి సంజయ్ అన్నారు. జూన్ 22 ఆదివారం నాడు కరీంనగర్ లోని మైత్రి హోటల్ కాన్ఫరన్స్ హాలులో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ,ఇతర నేతల సమక్షంలో శ్రీ బండి సంజయ్ వి.సి. ఐ. కి సంబంధించిన మూడు కార్యక్రమాలను అందరి కరతాళ ధ్వనుల మధ్య ప్రారంభించారు. జూలై లో జరుగబోయే మిడ్ కాన్ 2025 పిన్, 9 నగరాలలో అతి పెద్ద జాతీయ జెండా ప్రదర్శన, భారత రక్షక దళాలకు కోటి రూపాయల ఫండ్ పథకాలను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. జాతీయ జెండా,డిఫెన్స్ ఫండ్ ల గురించి కేంద్ర మంత్రికి ఇరుకుల్ల రామకృష్ణ వివరించగా ఆయనవి.సి.ఐ .అభినందించారు.
భవిష్యత్ కార్యక్రమాలకు తన సహాయ,సహకారాలు ఉంటాయని బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐ.ఇ.సి ఆఫీసర్స్ ఇతర నేతలు ,వాసవియన్లు 150 మంది వరకు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప సభకు ర్యాలీగా బయలుదేరిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.23)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**


మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజెందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప సభను విజయవంతం చేయాలని ఉద్దేశంతో భారి ఎత్తున కార్యకర్తలతోకలిసిఘట్కేసర్‌నుండికార్యకర్తలుఅభిమానుల తోర్యాలీగాబయలుదేరినమేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి.





## శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి పదవ మహోత్సవం

### ముఖ్య అతిథులుగా హాజరైన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.23) జనసముద్రం న్యూస్**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ డివిజన్ లో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి 10వ మహోత్సవం కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో వజ్రెష్ యాదవ్ తో పాటు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు చీరాల నరసింహ,రసాలవెంకటేష్‌యాదవ్,ధనగాళ్లయాదగిరి, రాపోలుఉపేందర్,పుల్లకండ్లజంగారెడ్డి, రాపోలుశంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలి

### తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా

**యాదాద్రి భువనగిరి జిల్లా ,(జూన్.23) జనసముద్రం న్యూస్**

ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నెల నెలకి 15వేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని మరియు జర్నలిస్ట్ పిల్లల చదువులకు 50 శాతం రాయితీ ఇస్తున్న సందర్భంగా మరొక్కసారి ప్రభుత్వం ఆలోచన చేసి పూర్తి ఉచితంగా విద్యను అందించే జీవో జారీ చేయాలని కోరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలల్లో మొదటి ప్రాధాన్యత జర్నలిస్టులకు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టీజేయూ మండల అధ్యక్షులు గడ్డంనాగరాజు,మండలఉపాధ్యక్షులు షేక్ అజీజ్,మండల



ప్రధాన కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్,మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్,టీజేయూ జిల్లా ఉపాధ్యక్షులుగుర్రంమల్లేష్,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత గౌడ్,టీజేయూ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు



**( జనసంద్రం న్యూస్**
**ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో చిన్న తోట వాడ నుండి ఐలాపూర్ రోడ్డు మీదుగా ఉత్సవాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలో భక్తులు సమూహాలుగా ఏర్పడి బోనాలు ఊరేగింపుగా పెద్దమ్మ దేవాలయంకు చేరు కుని అమ్మవారికి సమర్పించారు.
కార్యక్రమంలో కలాల భూంసాయిలు,ఎడ్ల రమేష్,కలాల నాగరాజు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.23)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం మాదారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మందడి వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల సంతోష్ కుమార్ గౌడ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్,సందెల సత్తయ్య, సందలస్వామి,పంజాలసుదర్శన్,పంజాల సత్యనారాయణ, పగిడాల రాంరెడ్డి,ఎలువర్తి ఎల్లయ్య,పగిడాల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు లబ్దిదారులకు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి




**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
తెలంగాణ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు లబ్దిదారులకు పంపిణీ చేసిన రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి,నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి యంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య , ఎమ్మెల్యేలు మందుల సామేల్ బత్తుల లక్ష్మా రెడ్డి జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల శంకుస్థాపన,స్ట్రాం డ్రైనేజీ పనులను సందర్శించిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.23)జనసముద్రం న్యూస్**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ రెడ్డి కాలనీలో 16 లక్షలు సిసి రోడ్ల శంకుస్థాపన మరియు 16 డివిజన్ లో 75 లక్షల ప్రభుత్వ నిధులతో జరుగుతున్న స్ట్రాం డ్రైనేజీ పనులను సందర్శించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ మరియు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,15 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గం,16 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నేడు ఎస్కే బిఆర్ కాలేజీ లో జరుగనున్న మెగా జాబ్ మేళా

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, జూన్ 23, మాచర్ల, వెల్దుర్తి :**
పల్నాడు జిల్లా లో నిరుద్యోగిత ను తగ్గించేందుకు వరల్డ్ వెబ్ బీయింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన అనగా నేడు (సోమవారం) ఎస్కే బిఆర్ కాలేజీ లో ఉదయం 9గం.లకు మెగా జాబ్ మేళా జరుగనుంది. ఈ కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటిబ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని అక్కిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సాంబేలు శాంతిబాయి తెలిపారు. 9885398475 నెంబర్ కి కాల్ చేసి జాబ్ మేళా కోసం పేరు నమోదు చేసుకోవాలని శాంతిబాయి తెలియజేశారు.

# ప్రైవేటు లాడ్జిలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూన్ 23**
ద్వారకాతిరుమలలో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫెల్యూర్ అయి పక్కనే ఉన్న విద్యుత్ స్తంబాన్ని ఢీకొని లాడ్జిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఓ వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తణుకు డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు ద్వారకాతిరుమల నుంచి తణుకు వెళ్తుంది. ఇందులో సుమారు 70మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే స్థానిక గుడి సెంటర్ వద్దకు వచ్చే సరికి బ్రేక్ ఫెల్యూర్ అయి రోడ్డు పక్కన ఉన్న దేవస్థానం లైటింగ్ స్తంభాన్ని గోవింద గెస్ట్ లైన్ ( లాడ్జి)ని ఢీకొని ఆగిపోయింది. దీంతో బస్సులో ప్రయాణికులందరూ ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యాయి. ఈ ప్రమాదంలో అత్తిలికి చెందిన జి.ప్రభావతికి తీవ్ర గాయాలు కాగా తణుకుకి చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఎం.శ్రీనివాసికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి మానవతా దృక్పథంతో ప్రభావతికి వైద్యం చేయించి ఆటోపై ఆమె సొంత గ్రామానికి పంపించారు. ప్రయాణికులు కొంత మంది బస్సులు, మరి కొంత మంది ప్రైవేటు వాహనాల ద్వారా తమ సొంత గ్రామాలకు వెళ్లిపోయారు. స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని స్థానికులు కోరుచున్నారు

# మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి.జూన్.23.**
తుళ్ళూరి మండలం వెలగలపూడి గ్రామంలో జరిగిన మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి అయిన శ్రీమతి కంభంపాటి శిరీష తల్లి ఆగ్నేశమ్మ పెదకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, ఎలక్షన్ కమిటీ చైర్మన్ వర్ల రామయ్య పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దంపతులు పాల్గొన్నారు

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలి: బోనకల్ ఎస్సై




**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూన్ 23:**
మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని బోనకల్ ఎస్సై పి వెంకన్న పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని బోనకల్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం బోనకల్ సెంటర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వలభవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.

# ఘనంగా బలిజ ఆత్మీయ సమావేశం




**సుండుపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 23**
రాజంపేట పట్టణ పరిధిలోని తోట కన్వెన్షన్ హాల్ నందు రాజంపేట నియోజక వర్గ బలిజ ఆత్మీయ సమావేశం మోదుగుల పెంచలయ్య మరియు హరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు
తొలుత మోదుగుల పెంచలయ్య స్వర్గీయ బండారు రత్న సభాపతి మరియు స్వర్గీయ సుగవాసి పాల కొండరాయుడు ,స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య గార్లను స్మరించుకుని సమావేశాన్ని ప్రారంభించారు
రాజంపేట నందు బలిజలు ఎమ్మెల్యే లు కాకుండా ఇప్పటికీ 22 సంవత్సరాలు అయ్యిందని ఆయన అన్నారు.
లోకల్ గా ఉన్న బలిజలకు మాత్రమే ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని పేర్కొన్నారు
ఒంటిమిట్ట హరి ప్రసాద్ కి గానీ మరియు నాకు గానీ టికెట్ ఇచ్చిన మేము గెలిచి చూపిస్తామని ఆయన ఎద్దేవా చేశారు
హరి ప్రసాద్ మాట్లాడుతూ బలిజలకు రాజంపేట నియోజక వర్గంలో ప్రస్తుత పరిస్థితి లో అన్యాయం జరుగుతుంది అని చెప్పారు
తప్పకుండా బలిజలకు ఈ ప్రభుత్వంలో (టీడీపీ పార్టీ)న్యాయంజరిగేలాకృషి చేయాలని కొనియాడారు స్వర్గీయ రత్న సభాపతి, రామ చంద్రయ్యా మరియు స్వర్గీయ సుగవాసి పాల కొండరాయుడు మరియు స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్యా లాంటి బలిజ ఎమ్మెల్యే ,ఎంపీ లు గా రాజంపేట ను అభివృద్ధి చేసి ఒక మంచి నియోజక వర్గంగా తీర్చిదిద్దారు అని అన్నారు
ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుండి బలిజ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ని లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం కుట్ర! - మాజీ మంత్రి విడదల రజిని

**జనసముద్రంన్యూస్, జూన్ 23**
మాజీ సీఎం,వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని లేకుండా చేయాలనే కుట్రకు కూటమి ప్రభుత్వం తెగబడుతోందని మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని తన నివాసంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. జగన్కు పెరుగుతున్న ఆదరణ,కూటమి పాలనపై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహం చూసి భయంతో రాజకీయంగా ఆయన ఉనికినే లేకుండా చేయాలని కూటమి సర్కారు చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
దీనిలో భాగంగానే టీడీపీ సీనియర్ నాయకుడు బుచ్చయ్యచౌదరి ఎటువంటి దారుణమైన వ్యాఖ్యలు చేశారో మొత్తం రాష్ట్ర ప్రజలంతా చూశారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను వైఎస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు.
పల్నాడు జిల్లాలో వైఎస్ జగన్ పర్యటనను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎంత యత్నించినా ప్రజలు మాత్రం ఆయనను అక్కున చేర్చుకు న్నారని గుర్తుచేశారు. చంద్రబాబు గతంలో సీఎంగా ఉన్నప్పుడు గోదావరి పుష్కరాల సందర్భంగా తన ప్రచార యావతో 29 మందిని బలి తీసుకున్నది నిజం కాదా అని రజిని ప్రశ్నించారు. ఇరుకు సందుల్లో సభలను పెట్టి, జనాలను ఎక్కువగాచూపాలనేయత్నంలోభాగంగాకందుకూరు లో ఎనిమిది మందిని పొట్టనపెట్టుకున్నారని ధ్వజమెత్తారు. గుంటూరులో టీడీపీ తరుపున చీరల పంపిణీపేరుతోమహిళలకు ఆశచూపి,తొక్కిసలాటకు దారితీసి ముగ్గురు చనిపోయిన విషయం గుర్తులేదా అని చంద్రబాబును ఆమె నిలదీశారు.



# మత్తు పదార్థాల నియంత్రణకు తోడ్పడాలి పట్టణ ఎస్ ఐ జి. రాజశేఖర్





**జనసముద్రం రామకృష్ణపూర్ జూన్ 23:**
రామకృష్ణాపూర్ పట్టణంలో గల కనకదుర్గ కాలనీ వద్ద గల (వారంతపు సంత) ఏరియాలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ ఐ రాజశేఖర్ మాట్లాడుతూ,
"సేనో టూ డ్రగ్స్ ఎస్ టూ లైఫ్" అను నినాదంతో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ కోసం రామకృష్ణాపూర్ ప్రజలతో పెద్దఎత్తున అవగాహన సదస్సుకార్యక్రమంచేపట్టడంజరిగిందనివివరించారు, అదేవిధంగా ఉన్నతాధికారుల ఉత్తర్వుల ప్రకారం రామకృష్ణాపూర్‌పట్టణంలోగంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ కోసం పలు అవగాహనా కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ముఖ్యంగా యువతను చైతన్యవంతులను చేస్తూ వారినిగంజాయి, ఇతరమత్తుపదార్థాలకుఅలవాటుపడకుండాచేస్తున్నావ ని,అదేవిధంగాగంజాయిసేవించేవారు లేదా అమ్మే వ్యక్తుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోని వారి మీద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నామని పేర్కొన్నారు.
పట్టణప్రజలుముఖ్యంగాయువతకు ఎట్టిపరిస్థితుల్లోను డ్రగ్స్,ఇతర మత్తుపదార్థాలకు బానిసలు కాకూడదని, తల్లితండ్రులు ప్రతిక్షణం తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని,వారికి మంచి-చేడుల కోసం వివరించి,సమాజం గర్వించదగ్గ వ్యక్తులుగా తీర్చిదిద్దాలనీ విజ్ఞప్తి చేసారు.ప్రతిమనిషికి ఎన్నో రకాల బాధ్యతలు,హక్కులు ఉన్నాయని వాటిని అనుసరించిప్రతిఒక్కరుజీవితంలోగొప్పగా స్థిరపడి, తమ మీద ఆధారపడిన కుటుంబానికి అండగా నిలబడాలని,గంజాయి,మత్తుపదార్థాలైనమహమ్మారికి దూరంగా ఉండాలని, పట్టణంలో గంజాయి, డ్రగ్ ఇతర మత్తుపదార్థాల కోసం సమాచారం తెలిస్తే వెంటనేస్థానికపోలీసులకుతప్పకుండాతెలియజేయాల ని అన్నారు.
ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్సై రాజశేఖర్,హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య,జంగు,బ్లూ కోల్ట్ సిబ్బంది సురేష్, సునీల్ ప్రజలు పాల్గొన్నారు.

# వరుణ దేవా... కరుణించవా జలాభిషేకాలతో మహిళల వేడుకోలు

**జనసముద్రం న్యూస్ కోహెడ జూన్ 22 : (కోహెడ ప్రసాదరావు)**
వరుణ దేవా.. కరుణించవా.. అంటూ మహిళలు జలాభిషేకాలతోగ్రామ దేవతలను వేడుకుంటున్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున నీళ్ల బిందెలతో డప్పు చప్పులతో పురవీధులగుండాఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు జలాభిషేకాలు గావించారు. గ్రామంలోని పోచమ్మ, మల్లన్న,ఎల్లమ్మదేవాలయాల్లోనివిగ్రహాలకుజలాభిషేకాలు గావించి, ఆంజనేయస్వామి దేవాలయంలో జలాభిషేకముచేశారు. అనంతరంశ్రీసీతారామచంద్ర స్వామి శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారల దేవస్థానం హరిహర క్షేత్రం లోని దేవతామూర్తులకు మహిళలు తలాబిందదు నీళ్లతో అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు డా. ప్రసాద్ రావు శర్మ ఆధ్వర్యంలోరుద్రాభిషేకం గావించారు.
దేవతామూర్తులకు నీళ్లు పోస్తూ, గ్రామదేవతల తో పాటువరుణదేవుడినిప్రార్థింస్తూ,వర్షాలుకురిపించాలని వేడుకొన్నారు.
టెంకాయలుకొట్టిమొక్కులు చెల్లించారు. భక్తిశ్రద్దలతో మహిళలు గ్రామ దేవతలను ప్రార్థించి వర్షాలు సకాలంలోకురిసిపాడిపంటలతోగ్రామంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలనిదేవతలను వేడుకొన్నారు.




# స్టడీ సర్కిల్లో వానరుడు-నరావతరణ అనే పాఠాన్ని బోధిస్తున్న, మంద సైదులు



**బోనకల్, ఖమ్మం జిల్లా జనసముద్రం ప్రతినిధి, జూన్ 23 :**
మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో నందు ఆదివారం కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు, అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది.
ఈ స్టడీ సర్కిల్లో వానరుడు-నరావతరణ అనే పాఠాన్ని మధిర రూరల్ మండలం సిపిఎం కార్యదర్శి మంద సైదులు, పాఠాన్ని బోధించారు. ఈ స్టడీ సర్కిల్లో జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, పిల్లలమర్రి వెంకట అప్పారావు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, శాఖ సభ్యులు బూర్గుల అప్పాచారి, చేపూరి వెంకటేశ్వర్లు, ఎస్.కె షీలార్, ఎరగాని కృష్ణవేణి, ఉప్పర శ్రీను, మర్రి సాయికుమార్ తదితరులు స్టడీ సర్కిల్ కి హాజరైన వారిలో ఉన్నారు.

# ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోని ఉంచాలి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 23:**
జిల్లాల పునర్విభజన సందర్భంగా అన్నమయ్య జిల్లా లో ఉండాల్సిన సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను వైఎస్సార్ కడపజిల్లా లోనే పరిపాలనపరంగాను, రెండు మండల ప్రజలకు సౌకర్యంగాను దూరభారం ఉండదని కడపజిల్లా లోనే ఉంచారు. త్వరలో కడప, అన్నమయ్య జిల్లాలకు వేరు వేరు జిల్లా పరిషత్తులు ఏర్పాటు కాబోతున్నాయి కాబట్టి పాలనపరంగా సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను కడపజిల్లా పరిషత్తులోనే ఉంచాలని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, ఎస్.సి సెల్ సభ్యులు యం. పెద్ద సుబ్బయ్య, బి. గోవిందు, యం. వెంకటయ్య, పి. వెంకటలక్షుమ్మ, బి. విజయలక్ష్మి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136